**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 89 | శనివారం, అక్టోబర్ 26, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




# తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీలు అడ్డు

## గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నామనే..!

**ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటేఆ రెండు పార్టీలకు ప్రతిపక్ష హోదా దక్కదు**

**భావోద్వేగ రాజకీయాలు తప్ప.. పదేళ్ల ప్రధానిగా మోదీ చేసిందేంటి?**

**ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్.. దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీ కావాలి**

**వర్సిటీ బిల్లుపై అధికారులకు ఆదేశాలునేడు క్యాబినెట్ భేటీ**

**ఎజెండాలో రైతుభరోసా, ఉద్యోగుల డీఏలు,317జీవో, కులగణన, ధరణి, ఆర్‌వోఆర్ చట్టం!**

**మూసీ, హైడ్రా ఇందిరమ్మ ఇళ్లపైనా నిర్ణయం!**

హైదరాబాద్, అక్టోబరు 25 : హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గుజరాత్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం తరహాలోనే బాపూఘాట్‌లోనూ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు. శుక్రవారం ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సీఎం మాట్లాడారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. గుజరాత్‌లో బీజేపీ వాళ్లు సబర్మతి రివర్ ఫ్రంట్ పటేల్ తరహాలో గాంధీ విగ్రహం! తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలు ఎన్నుకుంటేనే మేము అధికారంలోకి వచ్చాం. ప్రభుత్వాన్ని పనిచేయనివ్వండి.. మీకు నచ్చకపోతే ఇంట్లో కూర్చోండి. మా ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే.. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతోనైనా కేసీఆర్ ప్రజల ఆలోచనను అర్థం చేసుకోవాలి. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సర్కారును పడగొట్టాలని చూశారు. కానీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే నాకు మద్దతుగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్మించుకోవచ్చు కానీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మాత్రం ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నందునే తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయనివ్వకుండా అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. అయినా.. గాంధీ వారసులుగా తాము బాపూఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. ఇక దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్


(మిగతా 2వ పేజీలో)


## 2 ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు

# గెలిచేలా పనిచేయాలి

**::: సీఎం చంద్రబాబు**



**త్వరలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు**

**ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల నేతలతో చంద్రబాబు భేటీ**

**టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం**

ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నేడు నాలుగు జిల్లాల టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో... ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి... కృష్ణా జిల్లా-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని టీడీపీ నేతలకు సూచించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు నవంబరు 6వ తేదీ లోపు పూర్తిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కష్టపడి పనిచేస్తున్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులు గెలిచేలా చూడాలని


(మిగతా 2వ పేజీలో)




## 'సరస్వతి పవర్'లో ప్రభుత్వ భూములున్నాయా?

**::: సమగ్ర నివేదిక కోరిన ఉపముఖ్యమంత్రి**



## నేడు క్యాబినెట్ భేటీ..

ఎజెండాలో రైతుభరోసా, ఉద్యోగుల డీఏలు, 317జీవో, కులగణన, ధరణి, ఆర్‌వోఆర్ చట్టం! మూసీ, హైడ్రా ఇందిరమ్మ ఇళ్లపైనా నిర్ణయం!



ఆసిఫాబాద్ ఎమ్మెల్యేకు

## హైకోర్టులో ఊరట

# కేసులకు భయపడం.. ఏం చేస్తారో చేస్కోండి



**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**వచ్చేది మేమే.. వందరెట్లు వడ్డీతో బదులు తీర్చుకుంటాం**

**సిరిసిల్లలో ఈఆర్సీ విచారణకు హాజరు**

**విద్యుత్ చార్జీల పెంపును అడ్డుకుంటామని స్పష్టీకరణ**

సిరిసిల్ల: 'మహా అయితే.. ఏం చేస్తారు.. ఏవో తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతారు.. ఏం కేసులు పెడుతారో పెట్టుకోండి. ప్రజల కోసం జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇంతకు వందరెట్లు వడ్డీతో సహా బదులు తీర్చుకుంటాం. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. వచ్చేది మేమే.. నేనే.. 'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు అన్నారు. విద్యుత్ సంస్థల చార్జీల పెంపు ప్రతిపాదనలపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) శుక్రవారం నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో రాజకీయ బాంబులు పేలతాయనే


(మిగతా 2వ పేజీలో)




# ఉక్రెయిన్, పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు కృషి చేస్తాం

**యుద్ధాలతో సమస్యలు పరిష్కారం కావు.. జర్మనీ చాన్స్‌లర్ ఒలాఫ్‌తో భేటీలో మోదీ**

# యాక్సిడెంట్లో చనిపోయిన వ్యక్తికి ఈరోజు పెద్దకర్మ

**యాక్సిడెంట్ చేసిన కారుని, ఆర్టీవో కు తెలియకుండా.. డ్రైవర్ ని, సకలమర్యాదలతో పోలీస్ వారు ఇంటికి పంపించడం**

**యాక్సిడెంట్ చేసిన వ్యక్తిది ఆధార్ కార్డులో ఉన్న పేరుని పెట్టకుండా..!! కేసును డైవర్ట్ చేయడం ఏంటయ్యా**

**యాక్సిడెంట్ చేసిన వారని... డ్రైవర్ని.. వదిలిపెట్టడం ఎంత మాత్రం సమంజసమో మీరే చెప్పాలి పోలీసు వారు**

**ఆర్టీవో వారు అడిగితే తిరుపతిలో ఉంది అంటూ తెలంగాణకు పంపించేసేయడం ఏంటయ్యా**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 25 జనసముద్రం న్యూస్ : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వేకోడూరు మండలంలో మాధవరం పోడు గ్రామంకు చెందిన, ఎస్ నరసింహారాజు. వారి కుమారుడు ఎస్ కుశల్..! వీళ్ళిద్దరూ ఈ నెల రెండో తేదీన అమావాస్య రోజు కావడంతో గుడికి బయలుదేరడం జరిగినది, వారు మాధవరం నుంచి 716 హైవే రోడ్డుపైన కోడూరుకి ఉదయాన్నే ఆరున్నర గంటల సమయంలో వస్తూ ఉండగా.. తిరుపతికి వెళుతున్న టాటా హారియర్ కారు %ు ా 03ఖీఖీ%6699 వెహికల్ పూర్తిగా ఆపోజిట్ సైడ్ కు వచ్చి వెళుతున్న మోటార్ బైక్ ని గుద్దడం జరిగినది, వారిని దగ్గరలో ఉన్న గ్రామస్తులు 108 కి ఫోన్ చేసి అమర హాస్పిటలకు తీసుకువెళ్లడం అక్కడ వీరి పరిస్థితి బాగాలేని ఎడల తిరుపతిలోని రమాదేవి హాస్పిటల్ కి తీసుకెళ్లడం.. అక్కడ వీలుకాదు అంటే "ఏలూరులోని సిఎంసి హాస్పిటల్" లో చేర్చడం జరిగినది, ఎస్. నరసింహ రాజు కు కాళ్లు మరియు నడుములో పూర్తిగా నుజ్జు కావడం వల్ల అతను ఐదు రోజుల తర్వాత చనిపోవడం జరిగినది, వాళ్ళ కుమారుడు ఎస్ కుసులకి కాల్ పూర్తిగా ప్యాక్స్ కావడం వల్ల మూడు చోట్ల స్టీల్ రాడ్స్ వేయడం జరిగినది.

వివరాల్లోకెళ్ళితే:- యాక్సిడెంట్ అయిన తరువాత కారుని తీసుకుని వచ్చి పోలీస్ స్టేషన్ ఎదురుగా పెట్టడం జరిగినది.. పోలీస్ వారు అదే రోజున త్రీ నాట్ ఫోర్ కింద ఆల్టర్ చేసి కేసు కట్టడం జరిగినది ..ఆ తరువాత యాక్సిడెంట్ చేసిన డ్రైవర్ ని వదిలిపెట్టడం వారం రోజులు తరువాత వచ్చి వాళ్ళ కారుని తీసుకెళ్లి పోవడం జరిగినది...!!కానీ ఆ కార్ ని కోర్టుకు గాని... ఆర్టీవో గాని ఎటువంటి ఇన్ఫర్మేషన్ లేకుండా పోలీసు వారు ఆ కార్ ని పంపించడం జరిగినది.. దానిమీద వివరాల అడిగితే ఆ కారును మరలా తెప్పిస్తాము.. అంటూ 15 రోజులుగా మాటలతోనే తోచుపుచ్చుతు సరైన సమాధానం చెప్పకుండా యాక్సిడెంట్ చేసిన వ్యక్తిని తీసుకురాకుండా రోజులు గడిపేస్తున్నారు యాక్సిడెంట్ అయిన వ్యక్తి ఎస్ నరసిం హారాజు s/o తాతం రాజు... చనిపోయి 11 రోజులు అవడంతో కర్మాంత్రం కూడా జరి గినది... కానీ ఇప్పటివరకు పోలీస్ వారు గాని ఆర్టీవో వారు గాని యాక్సిడెంట్ అయిన వారికి ఎటువంటి న్యాయం చేయకుండా పంపించడం ఎంత మాత్రం సమంజసంమో వాళ్ళు చెప్పాలి..

మరొక విషయం ఏమిటంటే ఎఫ్ఐఆర్ 304 ఆల్టర్ చేసిన కేసులో మన పోలీసు వారు డ్రైవర్ ఆధార్ కార్డులో.. "ఇవా ళ్ల రవిచంద్ర"..!! అని ఉంటే .. కేసులో మాత్రం "ఇవా














ఆయన ఇవాళ్ల రవీంద్ర"..?? అని కేసు ఆల్టర్ చేయడం జరిగినది.. వీళ్ళు చేస్తున్న విధానాన్ని బట్టి చూస్తుంటే రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్లో ఏమి జరుగుతుందో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.. దయచేసి అన్యాయం జరిగిన వాళ్లకు న్యాయం చేయవలసిందిగా ప్రజలు విశ్లేషకులు కోరుతున్నారు..

# తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీలు అడ్డు

ఆరోపించారు. ఈ రాష్ట్రాలకు ప్రధాని మోదీ అందించిన సహకారం చాలా తక్కువ అని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే.. దక్షిణాది రాష్ట్రాల నుంచే పన్నులు ఎక్కువగా చెల్లిస్తున్నామని, అయినా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువగా ఉంటోందన్నారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పంపించే ప్రతి రూపాయిలో కేవలం 40 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరప్రదేశ్ నుంచి మాత్రం కేంద్రానికి రూపాయి వెళ్తే.. రూ.7 వస్తున్నాయని, బిహార్కు రూ.6వెనక్కి వస్తున్నాయని అన్నారు.

**దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష**

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా.. నిధుల విషయంలో మాత్రం వివక్షే ఎదురవుతోందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఉత్తర భారతదేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణమన్నారు. గతంలో ఉత్తరాది నుంచి ఎవరైనా ప్రధాని అయితే.. దక్షిణాదికి చెందిన వ్యక్తిని రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందని తెలిపారు. మోదీ వచ్చాక ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు. మూడు సార్లు అధికారం చేపట్టి.. దేశ ప్రజల కోసం ఏ సంస్కరణలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. పార్టీలను విడగొట్టి,, ప్రభుత్వాలను పడగొట్టేందుకు పనిచేయడం తప్ప.. ప్రధానిగా ప్రజలకు మోదీ పార్టీ చేసిందేమీలేదని ఆరోపించారు. భావోద్వేగ రాజకీయాలతో ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**కేసీఆర్ బయటకు ఎందుకు రావడంలేదు?**

పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సీఎం కేసీఆర్.. పదిసార్లు కూడా సెక్రటేరియట్కు రాలేదని రేవంత్రెడ్డి అన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని తెలిపారు. కేసీఆర్కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. "కేసీఆర్ తనకు తానే స్వాతంత్ర్య సమరయోధుడినని చెప్పుకొంటారు. ఫాంహౌస్లో పడుకొంటారు. పదేళ్లలో ఒక్కసారి కూడా సచివాలయానికి రాలేదు. గత పది నెలల్లో ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఎందుకు రావట్లేదు? తానొక జమీందార్గా, ప్రజలందరూ గులాములుగా కేసీఆర్ భావిస్తుంటారు. అందుకే బయటకు రావడంలేదు" అని రేవంత్ అన్నారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగురోడ్డు, రేడార్ స్టేషన్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతిని సాధించి గుజరాత్కు పోటీ ఇస్తుందనే విషయం తెలిసే తమ ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయని రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ వ్యతిరేకించిన



మరుసటి రోజే కేంద్రమంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబడతారని అన్నారు. అయినా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తే తప్పేంటని ప్రశ్నించారు.

**నవంబరు నెలాఖరులోగా క్రీడా పాలసీ**

దేశంలోనే అత్యుత్తమంగా ఉండేలా రాష్ట్ర క్రీడా పాలసీని రూపొందించాలని సీఎం రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. తుది ముసాయిదాను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం క్రీడాకారులు, నిపుణులతో సంప్రదించడంతోపాటు విస్తృతంగా అధ్యయనం చేయాలన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని సూచించారు. క్రీడా పాలసీపై శుక్రవారం తన నివాసంలో అ?ధికారులతో సీఎం సమీక్షించారు. మరో పది రోజుల్లోనే క్రీడా పాలసీకి సంబంధించిన గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ, స్పోర్ట్స్ అ?థారిటీ ఆఫ్ తెలంగాణకు సంబంధించిన పలు అంశాలను అధికారులు వివరించగా.. సీఎం పలు మార్పుచేర్పులను సూచించారు. దక్షిణకొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఆస్ట్రేలియాలోని క్వీన్స్ల్యాండ్ వర్సిటీ విధానాలపై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్ను తయారుచేయాలని, రెండేళ్లలో నేషనల్గేమ్స్కు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా ఒలింపిక్ అసోసియేషన్ను సంప్రదించాలని అన్నారు.

# కేసులకు భయపడం.. ఏం చేస్తారో చేస్కోండి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావించగా.. పైవిధంగా స్పందించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'ముందు ఆయనపై జరిగిన ఈడీ దాడులు, బీజేపీ వాళ్లతో రహస్య ఒప్పందాలు, సీఎం బామ్మర్దితో కాంట్రాక్టు ఒప్పందాలు ఇవన్నీ చూసుకోవాలి. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.4,500 కోట్ల వ్యవహారం చూసుకోవాలి. మాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడం. చంద్రబాబునాయుడు వంటి వాళ్లతోనే కొట్లాడినం. ఈ చిట్టినాయుడు ఎంత..'అని అన్నారు. తానింకా బీఆర్ఎస్కు రాజీనామా చేయలేదని, కాంగ్రెస్లో చేరలేదంటూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్కుమార్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, మరి సీఎం రేవంత్రెడ్డితో ఎందుకు కండువా కప్పించుకున్నారని, బీఆర్ఎస్లో ఉంటూ కాంగ్రెస్తో కలవడమంటే రాజకీయంగా వ్యభిచారం చేసినట్టేనని అన్నారు. బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరిన వారంతా రాజకీయ వ్యభిచారులేనని వ్యాఖ్యానించారు.

**పదేళ్లలో పైసా విద్యుత్ చార్జీలు పెంచలేదు**

ఈఆర్సీ బహిరంగ విచారణ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో పైసా విద్యుత్ చార్జీలు కూడా పెంచకుండా నెలకు రూ.వెయ్యి కోట్లు భరిస్తూ పాలన అందించామని కేటీఆర్ చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కరెంట్ కోతలు, విద్యుత్ చార్జీల వాతలు పెడుతోందని విమర్శించారు. పెద్ద పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను ఒకే గాటన కట్టి, కుటీర పరిశ్రమకు రాయితీలను ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని చెప్పారు. అదానీతో సమానంగా సూక్ష్మ, చిన్న, కుటీర పరిశ్రమల యజమానులు ఎలా విద్యుత్ చార్జీలు చెల్లిస్తారని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదనలను తిరస్కరిస్తున్నామని, డిస్కంలపై రూ.18,000 కోట్ల ఆర్థిక భారాన్ని మోపే ప్రయత్నాలను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సూక్ష్మ, చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు గ్రీన్చానల్ ఏర్పాటు చేసి సబ్సిడీ టారిఫ్తో విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. నేతన్నల సంక్షేమం కోసం 10 హెచ్పీల వరకు ఉన్న 50 శాతం విద్యుత్ రాయితీని 30 హెచ్పీల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. బహిరంగ విచారణలో ఈఆర్సీ చైర్మన్ టి.శ్రీరంగారావు, సభ్యులు మహావీర్రాజు, కృష్ణయ్య, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, 'సెస్'చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీ మాజీ చైర్పర్సన్ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

**దద్దమ్మ పాలనలో దద్దరిల్లుతున్న రాష్ట్రం**

దద్దమ్మ పాలనలో రాష్ట్రం ధర్నాలతో దద్దరిల్లుతోందని కేటీఆర్ విమర్శించారు. దిక్కుమాలిన పాలనలో ప్రజల జీవితాలు దిక్కూమొక్కూ లేకుండా తయారయ్యాయని శుక్రవారం 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు. 'అలంపూర్ నుండి మొదలు పెడితే ఆదిలాబాద్ వరకు, గ్రామ సచివాలయం నుండి మొదలు రాష్ట్ర సచివాలయం వరకు ధర్నాలు, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రైతులు మొదలుకుని రైస్ మిల్లర్ల వరకు, కార్మికులు మొదలు కాంట్రాక్టర్ల వరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. టీచర్ల నుంచి పోలీస్ కుటుంబాల దాకా, అవ్వతాతలు, ఆడబిడ్డలు, విద్యార్థులు, విద్యావంతులు, నిరుద్యోగులు , ఉద్యోగులు రోడ్డెక్కుతున్నారు. కాంగ్రెస్ ప్రజాపతినిధులు, ప్రతిపక్ష నాయకుల నుంచి వృద్దులు, బడి పిల్లలు కూడా ప్రభుత్వ తీరుపై ఆందోళనలకు దిగుతున్నారు. కాంగ్రెస్ పాలన వద్దు అంటూ నినాదాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు కష్టాలు తెచ్చి పెట్టింది..'అని కేటీఆర్ మండిపడ్డారు.

## 2 ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలిచేలా పనిచేయాలి

పేర్కొన్నారు. జనసేన, బీజేపీ శ్రేణులను కూడా కలుపుకుని సమన్వయంతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టాలని, 2029 ఎన్నికల్లోనూ ఎన్డీయే గెలుపే లక్ష్యంగా ఇప్పటినుంచే కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. మండలాల వారీగా ఎన్డీయే సమన్వయ కమిటీలు పెట్టాలని అన్నారు. ప్రతి చోట మూడు పార్టీల నేతలతో సమన్వయ భేటీలు నిర్వహించాలని తెలిపారు.

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యేకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, అక్టోబరు 25 : ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మికి హైకోర్టులో ఊరట లభించింది. ఆమె ఎన్నిక చెల్లదని పేర్కొంటూ, కాంగ్రెస్ నేత అజ్మీరా శ్యాం దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్ను హైకోర్టు శుక్రవారం కొట్టేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీచేసిన అజ్మీరా శ్యాం బీఆర్ఎస్ అభ్యర్థి కోవా లక్ష్మి చేతిలో ఓటమిపాలయ్యారు. లక్ష్మి తన ఎన్నికల అఫిడవిట్లో ఆదాయపు పన్ను వివరాలను దాచిపెట్టారని, అందువల్ల ఆ ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ ఆయన ఎలక్షన్ పిటిషన్ (ఈపీ) దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం.. కేసులో మెరిట్స్ లేకపోవడంతో కొట్టేస్తున్నట్లు ప్రకటించింది.

## 'సరస్వతి పవర్'లో ప్రభుత్వ భూములున్నాయా?

అమరావతి, అక్టోబరు 25 : పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో జగన్ కుటుంబానికి చెందిన సరస్వతి పవర్ సంస్థ భూముల్లో అటవీ భూములు ఏమైనా ఉన్నాయా అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. అటవీ భూములుంటే.. ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో నివేదిక ఇవ్వాలని శుక్రవారం ఆ శాఖ అధికారులను ఆదేశించారు. సరస్వతి పవర్కు 1,515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయని వార్తలు వెలువడిన నేపథ్యంలో ఈ అంశంపై వారితో ఆయన చర్చించారు. వాటిలో ప్రభుత్వ, అటవీ భూములు, జలవనరులు ఏ మేరకు ఉన్నాయో సమగ్రంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. దీంతో పాటు పర్యావరణ అనుమతులు ఎలా పొందారో తెలియజేయాలని కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించారు. ఈ అంశాలపై అటవీ, రెవెన్యూ, పీసీబీ తదితర శాఖల ఉన్నతాధికారులతో త్వరలో సమీక్షించాలని పవన్ నిర్ణయించారు.

## నేడు క్యాబినెట్ భేటీ..

**ఎజెండాలో రైతుభరోసా, ఉద్యోగుల డీఏలు,**
**317జీవో, కులగణన, ధరణి, ఆర్వోఆర్ చట్టం!**
**మూసీ, హైడ్రా ఇందిరమ్మ ఇళ్లపైనా నిర్ణయం!**

హైదరాబాద్, అక్టోబరు 25 : రాష్ట్ర మంత్రి మండలి శనివారం సచివాలయంలో సమావేశం కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సాయంత్రం 4గంటలకు జరగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ప్రధానంగా రైతుభరోసా పథకం అమలు, అందుకు సంబం?ధించిన అంశాలతోపాటు రైతుబీమా పైనా చర్చించనున్నారు. కాగా, ధాన్యం కొనుగోలు పాలసీ రూపకల్పన కోసం ఏర్పాటైన క్యాబినెట్ సబ్కమిటీ ఇప్పటికే ఒక నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందించింది. ఈ నివేదికలో పొందుపరిచిన అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డీఏల విషయంలోనూ సర్కారు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. క్యాబినెట్ భేటీలో ఈ అంశాన్ని చర్చించి ప్రకటన చేసే అవకాశాలున్నాయి. ఇక కొత్త జిల్లాలకు ప్రభుత్వ ఉద్యోగుల కేటాయింపు, స్థానికత వివాదానికి సంబంధించిన 317జీవోపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్కమిటీ.. ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీనిపైనా మంత్రిమండలి నిర్ణయం తీసుకోనుంది.

## ఉక్రెయిన్, పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు కృషి చేస్తాం



న్యూఢిల్లీ, అక్టోబరు 25: ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఈ ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. భారత్- జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ (ఐజీసీ)' చర్చల్లో భాగంగా మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన జర్మన్ చాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్తో శుక్రవారం మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉక్రెయిన్, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది. యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు" అని చెప్పారు. ప్రపంచవ్యాప్తం గా ఉద్రిక్తతలు, విభేదాలు ముసురుకున్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదన్నారు. రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను మోదీ స్వాగతించారు. ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 18వ ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్-2024 సదస్సులో మోదీ మాట్లాడుతూ.. ఓ వైపు సీఈవో ఫోరం సమావేశం జరుగుతుండగా, మరోవైపు ఇరుదేశాల నౌకాదళాలు సంయుక్త విన్యాసాలు చేస్తున్నాయని చెప్పారు. జర్మనీ, భారత్ దేశాల మధ్య ఉన్న స్నేహ బంధం అన్ని రంగాల్లోనూ మరింత బలోపే తం అవుతోందని తెలిపారు. భారతీయ నిపుణులకు ఏటా ఇచ్చే వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలన్న జర్మనీ నిర్ణయంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది జర్మనీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్న విశ్వాసం తనకుందన్నారు. భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ ఏడాదితో 25 ఏళ్లు పూర్తవుతాయని.. మరో 25 ఏళ్లలో ఇది మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని పేర్కొన్నారు. ఐరాస భద్రతామండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

# ఉచిత పంటల బీమా కు మంగళం పాడిన కూటమి ప్రభుత్వం

**రైతులు ఇబ్బందులలో ఉంటే భారం మోపడం ఏంటి?**

**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి– జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 25

ఉచిత పంటల బీమాకు కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం దండగ అంటూ గతంలోనే వ్యాఖ్యానించిన చంద్రబాబు రైతు వ్యతిరేఖ విధానాలనే కొనసాగిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. అన్నదాతలపై పైసా భారం పడకుండా జగన్ ప్రభుత్వం ఐదేళ్లు విజయవంతంగా అమలు చేసిన వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కు తాజాగా మంగళం పాడారన్నారు. ఈ పథకం ఎత్తివేసే కుట్రలో భాగంగా పంటల బీమాపై అధ్యయనం కోసం చంద్రబాబు ప్రభుత్వం పౌరసరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ వేసిందని,ప్రభుత్వ సూచన మేరకు ఈ సబ్ కమిటీ రైతులకు వ్యతిరేఖంగా నివేదికను సమర్పించిందన్నారు. ఈ పథకం స్థానంలో 2019 కి ముందున్న రైతుల భాగస్వామ్యంతో అమలైన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయనున్నారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు పూర్తయినా రైతుకు ఎలాంటి సాయం అందించలేదన్నారు. ఈ అక్టోబర్ నుంచి మొదలైన రబీ పంటలకు ,రాబోయే సీజన్ లో పెట్టే పంటలకూ సంబంధించి అన్నదాతలపై బీమా ప్రీమియం భారం మోపారన్నారు. గత ఐదేళ్లు వైఎస్ జగన్ ప్రభుత్వం లో ఉచిత పంటల బీమా అమలుతో పాటు పెద్ద ఎత్తున పరిహారం తీసుకుంటూ, ఏ సీజన్ లో పంట దెబ్బతింటే ఆ సీజన్ ముగిసేలోగా పరిహారం అందుకుంటూ ప్రశాంతంగా ఉన్న రైతుల నెత్తిన ఒక్కసారిగా పిడుగు వేశారన్నారు. ఇక నుంచి ప్రీమియం కడితే తప్ప బీమా వర్తించదని ఈ ప్రభుత్వం తేల్చి చెప్పిందన్నారు. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం దేశంలోనే బెస్ట్ క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకం ...వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం దేశంలోనే బెస్ట్ క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకంగా గతంలో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి,ఏపీ తరహాలో మిగిలిన రాష్ట్రాలు కూడా అమలుచేయాలని సూచిందన్నారు. ఇన్నోవేషన్ కేటగిరీ క్రింద 2023లో అవార్డును సైతం జగన్ ప్రభుత్వం పొందిందన్నారు. ఈ క్రాప్ నమోదే ప్రామాణికంగా అప్పటి జగన్ ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అమలుచేసింద న్నారు. రైతు సాగుచేసిన ప్రతి పంటకూ యూనివర్సల్ కవరేజ్ కల్పిస్తూ రైతులపై పైసా భారం పడకుండా 2019 రబీ నుంచి ఉచిత పంటల బీమాను అమలు చేస్తూ వచ్చిందన్నారు. మన రాష్ట్ర స్పూర్తితో నోటిఫై చేసిన పంటలకూ యూనివర్సల్ కవరేజ్ కల్పించేందుకు ఫసల్ బీమాలో కూడా పలు మార్పులు చేశారన్నారు. ఇలాంటి మంచి పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎత్తివేయడం దుర్మార్గమన్నారు. పెట్టుబడి సాయాన్ని త్వరితగతిన చెల్లించాలి...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలైనా రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ 20 వేలు అందిస్తామంటూ ఎన్నికల సమయంలో ఊదర గొట్టిన టిడిపి అధినేత చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దీంతో పెట్టుబడుల కోసం రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పాలనలో వ్యవసాయ సలహా మండళ్లను రద్దు చేశారన్నారు. ఉచిత పంటల బీమా పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి...రైతులపై భారం పడకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులే ప్రీమియం చెల్లించాలన్న పద్దతిలో పంటల బీమా అమలు చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన ఖండించారు. జగన్ హయాంలో రైతులు ఒక్క రూపాయి ప్రీమియం చెల్లించకుండానే బీమా సదుపాయం పొందేవారన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు చంద్రబాబు నాయుడు మాయమాటలు చెప్పారన్నారు. రైతుల సంక్షేమం మాటల్లో తప్ప చేతల్లో లేదన్న విషయం మారోమారు నిర్ధారణ అయిందన్నారు. పెరిగిన పంటల పెట్టుబడి ఖర్చులకు బీమా ప్రీమియం రైతులకు తలకు మించిన భారమవుతుందని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

## :చదువుకున్న వ్యక్తికి అధికారమిస్తే ఎంత మంచి చెయ్యవచ్చో.....

## ఎమ్మెల్యే రాము ప్రత్యక్షంగా చూపిస్తున్నారు:మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు





జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. 25.

చౌటపల్లి గ్రామంలో రూ. 41.20లక్షలతో సీ.సీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే రావి...చదువుకున్న వ్యక్తికి అధికారమిస్తే.... ప్రజలకు ఎంత మంచి చేయవచ్చో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యక్షంగా చూపిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గత ఐదేళ్లుగా గుడివాడలో అరాచక పాలన సాగితే.... కేవలం ఐదు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో రూ. ఐదు లక్షల రూపాయలతో ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తు పనులు, రూ. 41.20 లక్షలతో గ్రామంలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు కూటమినేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం రావి మాట్లాడుతూ...5ఏళ్లలో అవినీతి తప్ప.... రోడ్ల అభివృద్ధికి గుప్పెడు మట్టి పొయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ప్రజలకు త్రాగునీరు కూడా అందించలేకపోయారని ఆయన మండిపడ్డారు. గుడివాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాము ఇప్పటికే రెండుసార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చారని రావి పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు–పవన్ కళ్యాణ్–మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో అరాచకం రాజ్యమేలితే....5నెలల కూటమి పాలనలో రాజదాని అభివృద్ధికి, పోలవరం నిర్మాణానికి నిధులు వచ్చాయని.... కోట్లాది రూపాయల నిధులతో విస్తృతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రావి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు, చేకూరు జగన్మోహన్రావు, ముల్లపూడి రమేష్ చౌదరి ,నిమ్మగడ్డ సత్యసాయి, వీరవరపు వంశీకృష్ణ.... చౌటుపల్లి గ్రామ టిడిపి నాయకులుఅట్లూరి వెంకటరమణ ప్రసాద్ ,అట్లూరి సత్యనారాయణ , వెలగలేటి వీరయ్య వర్రే నాగరాజు ,బండారి సాయిబాబు గుమ్మడి రాజు, పంచాయతీరాజ్ ఏ ఈ సూరిబాబు , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఈవో పి ఆర్ డి శ్రీనివాసరావు ,పంచాయతీరాజ్ కార్యదర్శి హరికృష్ణ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

**పోలీస్ వ్యవస్థలో ఉపయోగించే ఆయుధాలు , రికార్డులు గురించి విద్యార్థులకు వివరించిన అగలి ఎస్సై వీరేష్, మరియు పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు**

అగలి ప్రతినిధి ,జన సముద్రం దినపత్రిక అక్టోబర్ 25,సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అగలి మండల కేంద్రము లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు, విద్యార్థినిలకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై వీరేశ్ ఆధ్వర్యంలో పోలీసు వ్యవస్థలోని ఆయుధాలు ఎలా ఉపయోగించాలి మరియు ఎఫ్ఐఆర్ గురించి పలు రికార్డులు, ఏ నేరం చేస్తే ఎలాంటి శిక్షలు వాటికి సంబంధించిన సెక్షన్ల గురించి స్థానిక స్టేషన్ నుండి జిల్లా ఎస్పీ గారి కార్యాలయం వరకు వ్యవస్థ ఎలా ఉంటాదో చాలా క్లుప్తంగా వివరించి చెప్పారు, విద్యార్థులు చిన్నప్పటి నుంచి తప్పులు చేయకుండా నేరాలకు పాల్పడకుండా బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై వీరేశ్ విద్యార్థులకు వివరించారు, ఈ



కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏ ఎస్ఐ శ్రీరాములు, సూర్య ప్రకాష్, రాజన్న హోంగార్డ్ ఈరన్న, పాఠశాల ఉపాధ్యాయులు ఓబులేష్, నాగరాజు, ఉమేష్ ,పవన్ కుమార్ పాల్గొన్నారు



# దళారుల నమ్మి మోసపోవద్దు

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మదూరు సహకార సంఘం సీవో కృష్ణ తెలిపారు. శుక్రవారం సహకార సంగం పరిధిలోని గజగట్లపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు పోలీసుల అదుపులో ఇద్దరు హుజురాబాద్ యువకులు

## - గంజాయి విక్రయదారులతో సంబంధాలే కారణం!?




జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 25) హుజురాబాద్. హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు యువకులను వరంగల్ జిల్లా వేలేరు పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీసులు గురువారం రాత్రి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని మారుతి నగర్ కు చెందిన తేజ అలియాస్ కిట్టు అనే యువకుడు తో పాటు వడ్డెర కాలనీకి చెందిన వెంకటేష్ అనే మరో యువకుడిని గంజాయి విక్రయ దారులతో సంబంధాలు కలిగి ఉండడంతో గురువారం రాత్రి వేలేరు పోలీసులు పట్టణానికి వచ్చి స్థానిక పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేసి తీసుకువెళ్లడం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశముగా మారింది. అయితే ఈ ఇద్దరు యువకులు హుజురాబాద్ కు చెందిన వారు కావడం,వెంకటేష్ గతంలో కూడా గంజాయి విక్రయిస్తూ వరంగల్ జిల్లాలో పట్టుబడడంతో అతని స్నేహితుడు కావడంతోపాటు తేజకు గంజాయి విక్రయిదారులతో సంబంధాలు ఉన్నట్లు వేలేరు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో సమగ్ర విచారణలకై ఇద్దరు యువకులను హుజురాబాద్ కు వచ్చి రాత్రి మహారాష్ట్ర నంబర్ కలిగిన వాహనంలో తీసుకువెళ్లడంతో పట్టణంలో ఒక్కసారి కలకలం సృష్టించింది.



## పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీసులకు వ్యాసరచన/ వకృత్వ పోటీలు నిర్వహించిన అన్నమయ్య జిల్లా పోలీసు అధికారులు

**– జిల్లా ఎస్పీ ఆదేశాలతో, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వ్యాసరచనలు, వకృత్వ పోటీలు.**

రాయచోటి– జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 25: అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు, పోలీసు హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ పోలీసులకు "పర్యావరణ పరిరక్షణలో పోలీసులకు సవాళ్లు" అనే కార్యక్రమం పై, వ్యాసరచన, వకృత్వ పోటీలు పోలీసు అధికారులు నిర్వహించారు. పోలీసు వారు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ప్రభుత్వ ఉపాధ్యాయుల ద్వారా, ఏఆర్ డిఎస్పీ. శ్రీ.బి.చిన్నికృష్ణ గారు, వ్యాచరచన/ వకృత్వ పోటీలను పర్యవేక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) వి.జే.రామకృష్ణ గారు, పలువురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీ. ఎస్. ఆంజనేయులు, శ్రీమతి. బి.ఎస్.పద్మావతి, శ్రీ.పి. రాజా, శ్రీ. ఎన్. హరీపుల్లా ఖాన్, శ్రీ. ఎస్. సజ్జధ్ గారు, ఆర్ ఎస్ఐలు, బి. అమరనాథ్ రెడ్డి, జి.రవి. ఎస్. అల్లాఉద్దీన్, జే.హజరతయ్య గారు, సివిల్, ఏఆర్ పాల్గొన్నారు.



## మాచర్ల లోని మైబీ బేకరి రెస్టారెంట్ ను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం, అక్టోబర్25. మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ లోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న 'మైబీ' బేకరి %ద% రెస్టారెంట్ ను మాచర్ల మున్సిపల్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రెండు, మూడు రోజులు నిల్వ ఉంచిన పదార్థాలను మరియు బూజు పట్టిన పదార్థాలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు రేపటి నుండి ప్రతిరోజు ఈ రెస్టారెంట్ ను అధికారులు తనిఖీ చేస్తారని యజమాని కి గట్టిగా చెప్పడం జరిగింది. ఇలాంటి పాడైపోయిన పదార్థాలను అమ్మి ఎంతమంది ప్రాణాలను తీయాలనుకుంటున్నారు అని రెస్టారెంట్ యజమాని ని అడగటం జరిగింది. ఈ తనిఖీ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.



జనసముద్రం న్యూస్ మాచర్ల అక్టోబర్ 25.

త్వరలో కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. 2021 నవంబర్ 1 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తయిన ప్రతి ఒక్కరు అర్హులని ఆయన తెలిపారు. అర్హత కలిగిన వారు స్వచ్ఛందంగా గాని, పార్టీ ద్వారా గాని, తమ పేర్లను సంబంధిత సర్టిఫికెట్లను జతచేసి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. గ్రామీణ స్థాయి నుండి పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ పై పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



## మాచర్ల - గుంటూరు నూతన బస్ సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

జనసముద్రం న్యూస్, అక్టోబర్25, పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల నుండి వయా గుంటూరు కు, 8 నూతన బస్ సర్వీసులను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నూతన డిపో మేనేజర్ బత్తుల రామస్వామి తో కలిసి, 24.10.2024 అనగా శుక్రవారం కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, ఎమ్మెల్యే నే స్వయంగా బస్ నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామస్వామి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మాచర్ల నుండి గుంటూరు కి నూతన ప్రభుత్వం బస్ సర్వీసులను ఏర్పాటు చేయటం అనేది చాలా సంతోషించదగ్గ విషయం అని అన్నారు. అలాగే ఇంతకు ముందు మాచర్ల నుండి బెంగుళూరు కు, మాచర్ల నుండి చెన్నై కి, మాచర్ల నుండి మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి కూడా నూతన బస్ సర్వీసులను ప్రారంభించటం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కోరారు. అలాగే ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభమయ్యే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ తమ పేరు నమోదు చేసుకోవాలని , నవంబర్ 6వ తేదీతో ముగియనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బత్తుల రామస్వామి, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, కుర్రి శివారెడ్డి, వజ్రం నాయక్, మాచర్ల వాసు, కొమెర శివ, బండ్ల శ్రీనివాసరావు, దేశం శ్రీనివాసరెడ్డి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## షాపులను తనిఖీ చేస్తున్న అధికారులు ఎరువులను తనిఖీ.

## పురుగు మందుల షాపులను తనిఖీ చేసిన అధికారులు.

జన సముద్రం న్యూస్ ,అక్టోబర్ 25 పుల్లల చెరువు . మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని ఎరువులు,పురుగు మందుషాపులను ఒంగోలు విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు.పట్టణం లోని శ్రీరామ ట్రేడర్స్,వేణుగోపాల ట్రేడర్స్,విజయలక్ష్మి ట్రేడర్స్ లను తనిఖీ చేశారు.షాపులు,గోడౌన్లలోని పురుగుమందులు,ఎరువులను పరిశీలించారు. శ్రీరామ ట్రేడర్స్ నందు 1,67,150 రూపాయల విలువ గల ఎరువులను, 1,50,540 రూపాయల విలువచేసే పురుగుమందుల ను నిలుపుదల చేశారు.వెలుగోపాల ట్రేడర్స్ నందు1,14,200 రూపాయల విలువగల ఎరువులను, 1,12,030 రూపాయల విలువగల పురుగుమందుల ను నిలుపుదల చేశారు. విజయలక్ష్మి ట్రేడర్స్ నందు 1,21,100 రూపాయల విలువగల ఎరువులను,1,82,560 రూపాయల విలువగల పురుగుమందుల ను నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని నిర్మలాదేవి పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

జీలుగుమిల్లి మండలం టి గంగన్నగూడెం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ డి ఈ సీతయ్య గ్రామ సర్పంచ్ నూతన సీసీ రోడ్ల కార్యక్రమంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. పంచాయతీలో ఉన్న పలు సమస్యలపై గ్రామస్తులతో తీర్మానించడం జరిగింది... దిబ్బ గూడెంలో గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఎన్నడూ లేని విధంగా జీలుగుమిల్లి మండలానికి ఆరు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు...గ్రామస్తుల నుండి పలు సమస్యలు వినతులను స్వీకరించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము,మండల కార్యదర్శి కొమరం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 25,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు మోటార్ సైకిల్ 52 పేక ముక్కలు 2500 నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు కొయ్యలగూడెం ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు తమకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు మండలంలోని గవరవరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా ఎవరు అధైర్య పడొద్దు ప్రెస్మీట్లో శాసనసభ్యులు డా,, భూక్య మురళి నాయక్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 25

మహబూబాబాద్ శాసనసభ్యులు డా,, భూక్య మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి బీదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలనే ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ కమిటీలు కావచ్చు ఇతర పథకాలు కావచ్చు అవన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను కమిటీలో తీసుకోవడం జరుగుతుంది ఆయా గ్రామాలలో మండల లో పట్టణాలలో సంబంధించిన నాయకుల పర్యవేక్షణలో ఈ యొక్క కమిటీలు అన్నది చేయడం జరుగుతుంది. కానీ ప్రతిపక్ష నేతలు కావాలనే కార్యకర్తలు రెచ్చగొట్టి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా వారిలో కోపాన్ని ఉసిగొలిపి మాట్లాడిస్తున్నారు దయచేసి ప్రతిపక్ష నాయకులు చెప్పే మాటలు మీరు ఎవరు కూడా వినొద్దు ఎవరికీ అన్యాయం జరగదు ప్రతి ఒక్క కార్యకర్త న్యాయం చేసే విధంగా నేను తీసుకుంటానని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. అదే కాకుండా గత ప్రభుత్వాలు చేసిన తప్పులు మనం చేయొద్దు మనం స్పష్టంగా చూసాం, దళిత బంధు పేరుతో సంబంధించినటువంటి గ్రామ సర్పంచి కావచ్చు, ఎంపిటిసి కావచ్చు మండల స్థాయి నాయకులు వారి పక్కనున్న వారికే ఆ పథకాలు ఇవ్వడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయదు పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులని గుర్తించి వారికి పథకాలు అందే విధంగా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేమని మాట్లాడడం జరిగిందిలిమహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన జరిగినా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారు 14వ వార్డు కౌన్సిలర్ పోతురాజుమహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్, నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక భారం కడు పేదరికం కడతేరిన విద్య కుసుమం

### దాతల సహాయానికై భాధిత కుటుంబం ఎదురుచూపు

### ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా సంఘాల విజ్ఞప్తి





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 25) మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో ఆర్థిక భారంతో విద్యా కుసుమం నేలరాలింది కడుపేదరికం అడ్డుగా ఉన్న అధిగమించి ప్రభుత్వ పాఠశాలలో, మోడల్ స్కూల్ లో గురుకులాలలో తమ ప్రతిభను నిరూపించి విద్యను అభ్యసించి భారతీ పుత్రికలుగా పేరు గడించినా పేదరికం కాటుకు బలికాక తప్పడం లేదు.ఇందుకు ఉదాహరణ మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన ముగ్గురు అక్క చెల్లెల దీనగాథ మనసున్న ఎవరినైనా కదిలిస్తుంది. వివరాల్లోకి వెళితే... ఎడ్లపల్లి గ్రామానికి చెందిన మంథని దుర్గమ్మ – దుర్గయ్యలకు ముగ్గురు సంతానం వనిత (23 ) ఐశ్వర్య (22) సౌమ్య( 17) ఆణిముత్యాల లాంటి కూతుళ్లు. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు విద్యపై ఆసక్తి పెంచుకున్న ఈ ముగ్గురు చిన్నారులు పేదరికం వెన్నంటే ఉన్న ప్రాథమిక విద్య నుంచే అంచలంచలుగా ఎదుగుతూ విద్యాభ్యాసం కొనసాగిస్తూ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అవుతూ వస్తున్నారు. వీరి విద్యాభ్యాసం కొనసాగుతుండగానే విధి వంచించి ఈ చిన్నారుల తల్లిని కాలం కాటేసి తీసుకుపోయింది.తల్లిమరణంతో ఈ చిన్నారులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు.వీరి కుటుంబం దిన దిన గండం నూరేళ్ల ఆయుష అన్న చందగా మారింది.వనిత తన చెల్లెళ్ళ చదువు కోసం తన చదువును పదవ తరగతి అనంతరం పై చదువులకు వెళ్లకుండా మానేసి తన తండ్రితో పాటు సమానంగా కూలి పని చేస్తూ చెల్లెళ్ళ ను చదివిస్తూ తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ వస్తుంది.ఈ క్రమంలోనే తల్లి దుర్గమ్మ ఆరోగ్యం క్షీణించి అనారోగ్యం పాలై వైద్యానికి డబ్బులు లేక కన్న పిల్లలను భర్తను ఈ లోకం విడిచి వెళ్లిపోయింది.దుర్గమ్మ మరణంతో వారి కుటుంబం నిస్సహాయ స్థితికి చేరుకున్నది.తండ్రి పనిచేస్తే తప్ప పూటగడవని కుటుంబానికి పెద్ద కూతురు పెద్ద దిక్కుగా మారింది. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ చెల్లెళ్లను చదివిస్తూ వస్తోంది.ఈ నేపథ్యంలో చిన్న చెల్లెలు సౌమ్య తల్లి మరణాన్ని తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురై పేదరికం నెట్టుకు రాలేక అక్టోబర్ 20న గడ్డి మందు సేవించి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించగా ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ 21న ఆసుపత్రిలోనే సౌమ్య మరణించింది.సౌమ్య మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పేదరికంతో అటుతల్లి ఇటు చెల్లి మరణించడంతో ఇద్దరు చిన్నారులు విలపిస్తున్నారు.దీన స్థితిలో అన్నార్తులైనటువంటి ఈ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుని ఆర్థిక సహాయ సహకారాలు అందించి మనస్థైర్యం నింపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.అలాగే సౌమ్య దినకర్మలకు దయార్థ హృదయం కలిగిన దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని ఆ కుటుంబం వేడుకుంటుంది.సహాయ సహకారాలు అందించే వారు ఈ నంబర్ కు ఫోన్ పే 73960 21499 చేయగలరని ముకుళిత హస్తాలతో ప్రాధేయ పడుతున్నారు.చిన్నారి సౌమ్య నేపథ్యం....జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మంథని సౌమ్య కుటుంబం రేక్కాడితేనే గాని డోక్కాడన కటికా నిరుపేదలు డబ్బులు లేకా తల్లి అనారోగ్యంతో చనిపోయి 8 నెలలు గడుస్తున్నది.తల్లిని మర్చి పోలేక మనస్థాపం చెంది 20 ఆదివారం రోజున రాత్రి 8 గంటల ప్రాంతంలో గడ్డిమందు త్రాగినది వెంటనే పరకాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం 21 సోమవారం రోజు ఉదయం వరంగల్ ఎం జి ఎం ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ రాత్రి 10:50 గంటల ప్రాంతంలో చనిపోయినది.22 మంగళవారం రోజు స్వగ్రామం ఎడ్లపల్లి మండలం మలహర్ రావు జిల్లా జయశంకర్ భూపాలపల్లికి తీసుకువచ్చారు.విషయం తెలువగానే అంత్యక్రియల కార్యక్రమానికి వెళ్లి బౌతికాయానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మీకు టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అండా ఉంటుందని మనో ధైర్యాన్ని నింపి భరోసా ఇవ్వడం జరిగినది.అనంతరం ప్రిన్స్ పాల్ 10 వేల రూపాయలు అందజేశారు. తల్లి చనిపోయినప్పుడు టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు ఆంబాల ప్రభు కు ఫోన్ చేసి విషయం తెలుపగా స్పందించి వెంటనే మంథని బాలుర గురుకుల పాఠశాల కళాశాల ఉపాధ్యాయులకు తెలుపడంతో వారి సహకారంతో లాస్ట్ రోజు కార్యక్రమానికి 1 క్వింటాల్ రైస్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి దార మధు, ప్రిన్స్ పాల్, హౌజ్ మాస్టర్, హెల్త్ సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

# పోలీస్ ఇమేజ్ మనం వేసుకునే యూనిఫామ్ లో ప్రతిబింబించాలి.

### -ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 25

మహబూబాబాద్ జిల్లా కురివి మండల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అందులో భాగంగా ముందుగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు.కురవి పోలీస్ స్టేషన్ ఆహ్లాద్దకరంగా, ప్రశాంతం గా పచ్చని చెట్లతో నిండి ఉంటుందని ఎస్పీ అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్లో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరి%శీ%చేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడరు. పోలీసులు నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసుకుని, సిబ్బంది సమస్యల గురించి అడిగి వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ నందు 5%ూ% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ సిబ్బంది రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి, గుట్కా గుడుంబా సరఫరా,గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలని అన్నారు. సి సి టి ఎన్ ఎస్ అప్లికేషన్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, కమ్యూనిటీ పోలిసింగ్ మరియు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

# ఈదులపూసపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో దుపటి వినయ్ సహకారం తోస్పోర్ట్స్ దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 1వార్డు ఈదులపూసపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూపటి వినయ్ సహకారం తో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ చేసిన లిమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు క్రీడల్లో పాల్గొంటే చాలా చురుకుగా ఆరోగ్యంగా ఉంటారు చదువు జీవితంలో ఎంత ముఖ్యమో క్రీడలు కూడా భవిష్యత్తులో అంతే ముఖ్యమన్నారు విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే వారి యొక్క ఉజ్వల భవిష్యత్తు చాలా చురుగ్గా ఉంటుందన్నారు గేమ్స్ ప్రాక్టీస్ చేయడానికి దుస్తులు కావాలని అడిగిన వెంటనే వారు ఆలోచించకుండా వెంటనే నాలుగు టీం గాను స్కూడును అందించినందుకు పాటు ధూపాటి వినయ్ కి పాఠశాల యజమాన్యం వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుగతంలో నేను కూడా ప్రభుత్వ స్కూల్ లో చదువుకునే టైంలో ఉదయం లేచి 3కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళేవాళ్ళం అని ఎండాకాలం వేస్తే మా కళ్ళకు చెప్పులు లేకుండా నడిచి వెళ్లే వాళ్ళమని విద్యార్థులకు గుర్తు చేశారు ఒక చిన్న మారుమూల గ్రామం నుంచి నిను అల్ ఇండియా జిప్మర్ హాస్పిటల్ లో చదువుకొని నిను నేరుగా నా సొంత జిల్లా లోనే వైద్యం మొదలు పెట్టారున్నారుమాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడి కొడుకుతో కలిసి పోటీ పడ్డనంటే అది కేవలం చదువు వల్లనే సాధించ తప్ప వేరే కాదున్నారు ఈ సారి అన్ని పాఠశాల లో 10/10 శాతం ఉత్తీర్ణత రావాలని అన్ని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తో సమావేశం పెట్టాను కావున ఉత్తీర్ణత సాధించారు.ఇక ముందుకుడ ఇలా నే ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నరు అంతేకాకుండా ఈ స్కూల్ కి ఉన్న సమస్యలను మరుగుదొడ్లు ప్రహరీ గోడకు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా తెలియ జేస్తున్న ఈ స్కూల్ పిల్లలు ఈ రోజు నుండి సెల్ ఫోన్ ముట్టకుడదని పిల్లల తో ప్రతిజ్ఞ చేశారు కబడ్డీ క్రీడాకి సంభందించి నాలుగు టీం లకు క్రీడా దుస్తులను దుపటి వినయ్ గౌడ్ సహకారం తో ఈ రోజు దుస్తుల పంపిణీ చేయడం చాలా సంతోషకరం ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు ఘనపురం



అంజయ్య స్థానిక ఒకటవ వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి అలాగే యూత్ నాయకులు ధూపాటి వినయ్ గిరిబాబు అలాగే శ్రీపాల్ రెడ్డి పాఠశాల యజమాన్యం పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన జిల్లాకలెక్టర్.

యాదాద్రి భువనగిరి జన సముద్రం మేస్ జిల్లా ప్రతినిధి ః నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాత నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో షూస్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి నాగిరెడ్డి , డివైఎస్ఓ ధనంజనేయులు కౌన్సిలర్ లక్ష్మీ ,ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి , హెచ్ఎం లోకియా నాయక్ , నవభారత్ యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్, ఏపిడి రమణ, యూత్ సభ్యులు అగ్రి అవినాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు యూత్ సభ్యులు సేవాభావంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ చేయడం శుభపరిణామం అని రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ హనుమంతు జెండగే తెలిపారు.





## ఏకాదశ దినకర్మలో పాల్గొన మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండల్ ఇంద్రియాల గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఎదునోజు రాము తండ్రి కీ?శే? ఎదునోజు వీర బ్రహ్మచారి ఏకాదశ దినకర్మలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ముత్యాల మహిపాల్ రెడ్డి,పగిళ్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

జనసముద్రంన్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం స్థానిక యం.పి.డి.ఓ కార్యాలయంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ పంపిణీ చేయడం జరిగిందిఅశ్వారావుపేట మండలంలో గల గ్రామ పంచాయతీ మరియు మత్స్య సహకార సంఘాల పరిధిలో ఉండే 49 చెరువులకు గాను మొత్తం 3,00,000 బొచ్చె రోహు బంగారు తీగ రకాల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి యం.డి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు శ్రీ జోగా బుచ్చయ్య గారు, మత్స్యశాఖ మండల ఇంచార్జ్ మిడియం మంగరాజు, సిబ్బంది కోటేశ్వరరావు, భార్గవ్, సూర్య ప్రకాష్, యం.పి.డి.ఓ, తహశీల్దార్, మత్స సంఘాల సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎపాల్గొన్నారు



## పదవి విరమణ పొందిన హెూం గార్డు బోనగిరి సంజీవ్

### - పూల మాల వేసి,శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికిన అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయ్ కుమార్

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 25)

హుజురాబాద్.కరీంనగర్ లోని హుజురాబాద్ సబ్ కోర్ట్ నందు హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న బోనగిరి సంజీవ్ 34 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలందించి శుక్రవారం నాడు పదవి విరమణ పొందారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయ్ కుమార్ గారి చేతుల మీదుగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు.పూలమాల వేసి, శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (హెూంగార్డ్స్) మోడెం సురేష్,మరియు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు.

### పోలీసు అమరవీరుల సంస్మరనార్ధం సైకిల్ ర్యాలీ

### కమీషనరేట్ పోలీసు హెడ్ క్వార్టర్స్ నుండి సైకిల్ ర్యాలీ ప్రారంభించిన కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్.

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 25)హుజురాబాద్. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ నుండి సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ, సమాజంలో శాంతిభద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషిపట్ల ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఈ సైకిల్ ర్యాలీ ఉపయోగపడుతుందని భావిస్తున్నామన్నారు.కమీషనరేట్ లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు నగరంలోని పలువురు సభ్యులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారన్నారు.పోలీస్ హెడక్వార్టర్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టాండ్ ఇన్ గేట్,ఇందిరా చౌక్,రాంనగర్ పాత లేబర్ అడ్డా మీదుగా,శివ థియేటర్ జంక్షన్,కెమిస్ట్రీ భవన్ మీదుగా, కోర్టు చౌరస్తా,మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా,టవర్ సర్కిల్,శాస్త్రి రోడ్, త్రీ టౌన్ మీదుగా కమాన్ చౌరస్తా,వన్ టౌన్ పోలీసు స్టేషన్ తిరిగి బస్ స్టాండ్ మీదుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్, మాధవి,నరేందర్,వెంకటరమణ, కమిషనరేట్ లోని ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్,విజయకుమార్,జాన్ రెడ్డి, స్వామి,ప్రకాష్ గౌడ్,రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్,కుమార స్వామి,జానీమియా,శ్రీధర్ రెడ్డి,సురేష్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు 'పెద్దన్న'గా నిలుస్తున్న 'పాకాల'

### - సేవలతో ప్రజల మదిలో సుస్థిరస్థానం సంపాదించుకుంటున్న దుర్గా ప్రసాద్-లక్ష్మీ దంపతులు

### - భద్రాద్రి పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వైనం



"మనం ఎదిగామంటే మనం ఒక్కరం బాగుపడ్డామన్నది కాదు... మనతో పాటు నలుగురిని వృద్ధిలోకి తీసుకురావడం... ఆపద మొక్కుల వాడిలా... ఎదుటి వారికి సాయం చేసేందుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారాయన... భద్రాచలం పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో ఆయన వద్ద సాయం పొందని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఎంతో మంది యువతకు సైతం ఐటిసి కర్మాగారంలో తన ద్వారా ఉపాధి కల్పిస్తూ ఎన్నో కుటుంబాలకు 'పెద్దన్న'గా నిలిచారు... ఇంకా నిలుస్తున్నారు. సాయమని వారిని ఆశ్రయించిన వారికి కాదనకుండా ఆదుకుంటూ అండగా నిలుస్తున్న ఐటిసి కాంట్రాక్టర్, ప్రముఖ సంఘ సేవకులు, సేవా తత్పరులు 'పాకాల దుర్గా 'ప్రసాద్' గారి గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం".

జన సముద్రం న్యూస్, అక్టోబర్ 25 (భద్రాచలం) :ఒకరి గురించి నాకెందుకు నా పనేదో నేను చేసుకుంటూ... నా జీవితం నేను బ్రతుకుతాను అనే విధంగా నేటి సమాజంలో పలువురి ఆలోచనా సరళి ఉంది. మానవ జన్మ ఎంతో అమూల్యమైనది, మన జన్మను సార్థకం చేసుకోవాలంటే కోట్ల రూపాయలు సంపాదించడం కాదు పది మందిని ఆత్మీయులను సంపాదించుకోవడం, పది మంది మన పేరు తలచుకునే విధంగా వారికి సాయపడటం చేస్తుండాలి. సరిగ్గా ఇలాంటి కోవలోకే వస్తారు ఐటిసి కాంట్రాక్టర్, ప్రముఖ సంఘ సేవకులు, సేవా తత్పరులు 'పాకాల దుర్గా ప్రసాద్'. పది మంది కాదు... ఏకంగా వందల మంది, వేల మంది ఆత్మీయులను, ఆయన పేరు ప్రతి నిత్యం తలచుకునే వేల మంది యువతను ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం, బూర్గంపహాడ్ నియోజకవర్గాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సంపాదించుకున్నారంటే అతిశయోక్తి కాదు. ఈ విషయం ఎంతో మంది ఆయన ద్వారా సాయం పొందిన, ఉపాధి పొందిన వారు చెబుతుండటం విశేషం. అదే విధంగా భద్రాచలంలో 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదల సమయంలో భద్రాచలం పట్టణ ప్రజలకు అండగా నిలిచేందుకు పాకాల దుర్గా ప్రసాద్ 'సేవ్ భద్రాద్రి' సంస్థను ఏర్పాటు చేసి విరాళాలు సేకరించారు. ఆయా విరాళాలతో పట్టణంలోని బ్రిడ్జి సెంటర్లో గల అభయాంజనేయస్వామి ఆలయ సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నారు. ఇటీవల శంకుస్థాపన సైతం జరుపుకున్న కమ్యూనిటీ హాల్ భవిష్యత్లో భద్రాచలం పట్టణ ప్రజలకు, ముంపు నిర్వాసతులకు, అధికారులకు సైతం ఉపయోపడేలా తీర్చుదిద్దుతున్నట్లు వెల్లడించారు. కుల, మత, వర్గ విభేదాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారు. కష్ట సమయాల్లో అండగా నిలుస్తూ.... పలు రంగాల్లో రాణించిన క్రీడాకారులు, విద్యార్థులకు అభినందనలు సైతం అందిస్తూ... భద్రాచలం నా కుటుంబం అనే విధంగా నడుచుకుంటున్నారు పాతాల దుర్గా ప్రసాద్ లక్ష్మీ దంపతులు. ఆంధ్రాలో ఎంతో పేరుగాంచిన డొక్కా సీతమ్మ అనాడు అతిథులు ఎవరు వారి ఇంటికి వచ్చినా కాదనకుండా వారికి ఏ విధంగానైతే అన్న ప్రసాదాలను అందించారో ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కూడా పాకాల దుర్గా ప్రసాద్ లక్ష్మీ దంపతులు సహాయ సహకారాలు అందిస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్నారనడంటే ఎలాంటి సందేహం లేదు. సుమారు 5 దశాబ్దాలుగా భద్రాచలం ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న పాతాల దుర్గా ప్రసాద్ లక్ష్మీ దంపతులు భద్రాద్రి రామయ్య ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలందిస్తూ... భద్రాచలమే కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలవాలని ఆయన వద్ద సాయం పొందిన వారితో పాటు ఉపాధి పొందుతున్న వారు, ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# మహిళల ఆరోగ్యం కోసమే శుక్రవారం సభ.

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 25) హుజురాబాద్: పోషకాహార లోపం బారిన పడకుండా మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే మూడు నెలల కిందట శుక్రవారం సభ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.శుక్రవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభకు మహిళలు తప్పనిసరిగా రావాలన్నారు. దీంతో పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు మొదట తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని.. మహిళలందరూ మూడు నెలలకోసారి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇవే పరీక్షలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయించుకుంటే సుమారు రూ. 40 వేలకు పైన అవుతాయన్నారు. మనకు వచ్చే వ్యాధులను ముందే గుర్తించి జాగ్రత్త పడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్ళుగా అప్ గ్రేడ్ చేసి టీచర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులను కేంద్రాలకు విధిగా పంపించాలని తల్లులకు సూచించారు.భ్రూణ హత్యలు పాపమని..కడుపులో ఉన్న బిడ్డ ఆడపిల్ల అని తెలిస్తే బయటి ప్రపంచం చూడనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్ల అయినా మగపిల్లాడు అయినా ఒకేలా చూడాలన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు.

# స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతాం.

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్

### మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు పుస్తకాలు చదువుతూ నిరసన




దామరచర్ల మండలం.అక్టోబర్ 25.(జనసముద్రం న్యూస్):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందచేశారు,అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8,300 కోట్ల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ,పీజీ,ఇంటర్మీడియట్,పారామెడికల్ కళాశాల యజమాన్యాలు స్వయంగా కళాశాలలు బంద్ పెట్టి ఆందోళనలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు,పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు,ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని పై చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ రాలేదు ఫీజు రీయింబర్స్మెంట్ రాలేదు ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకుపోవాలని చెప్పేసి యజమాన్యాలు మరియ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు విద్యార్థులకు ఇబ్బందులు పెట్టడం బాధాకరమన్నారు,రాష్ట్రంలో మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి విద్యార్థుల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడగట్టి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు,విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు,ప్రవీణ్,సింహాద్రి,కిట్టు,గణేష్,విష్ణు,రాహుల్, పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్

జన సముద్రం ( డోర్నకల్ డివిజన్)

కురవి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో లింగ్యా తండ(బి) గ్రామానికి చెందిన మాలోత్ బుజ్జి భర్త రామ్, భూక్యా సక్కు భర్త భీమా, బానోతు పద్మ భర్త చిన్న్యా , వారితో పాటు రెండు మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ,ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కులను కురవి సీరోల్ మండల కేంద్రానికి గాను అలాగే పట్టణ కేంద్రానికి, గాను కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గత టిఆర్ఎస్ పాలనలో ఏ కార్యకర్తను గాని నాయకుల్ని గాని పట్టించుకోకుండా వాళ్ళిష్టానుసారంగా పరిపాలన చేశారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేల కోట్లు వెనకేసుకుని తెలంగాణను భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు.




## తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమారు సన్మానించిన డీజే ఎఫ్ సభ్యులు.

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 25 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం స్థానిక డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు కాపాడుతానని పేదలకు న్యాయం చేస్తారని అన్నారు డీజేఎఫ్ పత్రికా విలేకర్లు ఎస్ఐ క్రాంతి కుమార్ కు శుభాకాంక్షలు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.... డీజే ఏఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య మండల అధ్యక్షులు గుండ గాని రాము కోశాధికారి ఇరుగు సైదులు సభ్యులు గుండ గాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 26,అక్టోబర్,2024

# బహుజన లాయర్స్ అసోసియేషన్ ను రాష్ట్ర స్థాయిలో బలోపేతం చేద్దాం

## బి.నారాయనప్ప , బహుజన లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు.

జనసముద్రం న్యూస్,25 అక్టోబర్,అనంతపురం.
అనంతపురం బార్ అసోసియేషన్ నందు బహుజన లాయర్స్ ఫోరమ్ అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది.

ఈ సమావేశమున విజయవాడలోని 26/11/2024 తేదిన జరగబోవు బహుజన లాయర్స్ ఫోరమ్ ప్రథమ వార్షికోత్సవం సభను జయప్రదం చేయలని నిర్ణయించడం జరిగినది. దానిలో భాగంగా అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని బార్ అసోషయను అనగా అనంతపురం, గుత్తి, గుంతకల్, ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి బార్ అసోషియన్లో ఉన్న SC, ST, BC మరియు మైనార్టీ అడ్వకేట్స్ కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరుగుతుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ఆవరణ యందు డాఎం బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని, హై కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

అదే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్న SC, ST, BC, మైనార్టీ



జూనియర్ న్యాయవాదులకు మూడు సంవత్సరాలు న్యాయవాద వృత్తి మీద శిక్షణ ఇవ్వాలని, న్యాయవాదులకు ఉపకార వేతనం ఇవ్వాలని, బహుజన లాయర్స్ ఫోరమ్ ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బహుజన లాయర్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు నారాయనప్ప , అనంతపురం జిల్లా బహు జన లాయర్స్ ఫోరమ్ ప్రతినిధులు గంగప్ప , వి.వై. మూర్తి దామోదర్,జయరాజ్,సంగా. ఫణి భూషణ్ , శ్రీనివాసులు, ఓబులేసు,రమేష్కృష్ణ , వెంకటేశ్వర్లు పాల్గోనడం జరిగింది

# రోడ్డు మరమ్మతులతో రైతులకు వాహనదారులకు తప్పిన ఇబ్బందులు..

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్ఫూర్తితో ముందుకు వచ్చిన యువతరం..



దామరచర్ల మండలం.అక్టోబర్ 25
.(జనసముద్రం న్యూస్):
మండల పరిధిలోని ఇర్కిగూడెం, తాళ్లవిరప్పగూడెం వెళ్లే దారి అనేకమైనటువంటి పిచ్చి చెట్లు,కంప చెట్లు రోడ్డుకు ఇరువైపులా పెరగటంతో నిత్యం ప్రయాణించే రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు,
పలుమార్లు ఇక్కడి రైతులు స్థానిక కార్యదర్శికి సమస్యను విన్నవించుకున్న కూడా పట్టించుకోకపోవడంతో స్థానిక శాసనసభ్యులు బిఎల్ఆర్ బ్రదర్స్ అభిమానుల దృష్టికి రైతులు తీసుకూరాగ స్పందించిన యువత జెసిబితో ముళ్ళ చెట్లను తొలగించి సమస్యను పరిష్కరించారు,
ప్రస్తుతం దామరచర్ల రైల్వే గేట్ రైల్వే ట్రాక్ పనుల్లో భాగంగా మూడు రోజులు మూసివేయడంతో దామరచర్ల నుండి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మరియు వీర్లపాలెం,అడవి దేవులపల్లి తదితర గ్రామాలకు వెళ్లే వాహనాలనువాడపల్లిచెక్పోస్ట్,ఇర్కిగూడెం,తాళ్లవీరప్పగూడెం మీదుగా మల్లించడం జరిగింది,
ఇర్కిగూడెం,తాళ్లవీరప్పగూడెం మీదుగా వెళ్లే వాహనాలు బిఎల్ఆర్ అభిమానులు మరియు యువత రైతుల సమస్య పరిష్కారం కోసం ముందుకు వొచ్చి జేసీబీతో కంపచెట్లను తొలగించి శుభ్రం చేసిన ఇ మార్గమే ఇప్పుడు యాదాద్రి థర్మల్పవర్ప్లాంట్ కు చేరుకోవడానికి ఉపయోగపడిందని స్థానిక రైతులు,ప్రజలు యువతను ప్రశంశించారు,ఇట్టి రోడ్డునుడబుల్రోడ్డుగామారిస్తేఅందరికి ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు.ఇట్టి కార్యక్రమం లొ బిఎల్ఆర్ అభిమానులు పగిళ్ల అనిల్ కుమార్,వీరబాబు,కొల రమణ,కనకం సైదయ్య,గోపిశెట్టి కోటేశ్వరరావు,గద్దలబూరజుమరియురైతులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధి, సంక్షేమమే తమ ఫెడరేషన్ లక్ష్యం..!

## అసెంబ్లీ అధ్యక్షులుగా పంజాల తిరుపతి గౌడ్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 25)
హుజూరాబాద్ : బీసీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఉద్యమిస్తుందని నూతనంగా నియమితులైన హుజూరాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు పంజాల తిరుపతిగౌడ్ అన్నారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ అసెంబ్లీ అధ్యక్షులుగా చెల్పూర్ గ్రామానికి చెందిన పంజాల తిరుపతిగౌడ్ ను నియమిస్తూ ఆ సంఘం అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నియామక పత్రం అందజేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాగ్రామాన బీసీలను సంఘటితం చేయాలని, తమ హక్కులను సాధించుకునే దిశగా బీసీలను చైతన్యపర్చాలని జక్కని సూచించారు.
ఈ సందర్భంగా పంజాల తిరుపతిగౌడ్ మాట్లాడుతూ బీసీఆజాదియూత్ ఫెడరేషన్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పట్టుదలతో పని చేస్తానని,



గ్రామాగ్రామాన కమిటీలను నియమిస్తూ బీసీలను చైతన్యపరుస్తూ ముందుకు సాగుతానన్నారు. తనకు ఈ పదవిని అప్పగించిన జక్కని సంజయ్ కుమార్ కు, ఫెడరేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చెవిటి వెంకన్న యాదవ్ కు కార్పొరేషన్ పదవి ఇవ్వాలి..

## వీరబోయిన గంగరాజు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 25 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక పత్రికా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్అధ్యక్షులువీరబోయిన గంగరాజు మాట్లాడుతూ....
కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకునే పార్టీ అని అందరికీ సమన్యాయంతో దృష్టి కేంద్రీకరించి ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తుందని తెలియజేశారు నిన్న రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికచేసిన చెవిటి వెంకన్న యాదవ్ కు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ మరియు మంత్రి మండలి పునరాలోచించి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని కోరారు గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలందించి నికార్సైన కార్యకర్త నుండి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు స్థాయిలో ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీని అగ్ర పదాన నిలిపిన నాయకుడు చెవిటి వెంకన్న యాదవ్



అనిపార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీకి అండగా ఉంటూ కార్యకర్తలకు మనోధైర్యాన్ని నిలిపిన గొప్ప వ్యక్తి అని ఆయన తెలియజేశారు.
ఈ కమిషన్ సభ్యుడు గా ఉన్న చెవిటి వెంకన్న యాదవ్ కుప్రభుత్వం మరల ఆలోచించి కార్పొరేషన్పదవి ఇవ్వాల్సింది గాఆశాభావంవ్యక్తం చేశారు.
శాసనసభఎన్నికలలోతుంగతుర్తి నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీ రావడం ఆయన కృషినని తెలియజేశారు ఈ కార్యక్రమంలో... మండల యూత్ కాంగ్రెస్ సభ్యులు ఉప్పుల శ్రీను నరేష్ బొంకురి రంజిత్ మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఏకాదశ దినకర్మలో పాల్గొన మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.25,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
భూదాన్ పోచంపల్లి మండల్ ఇంద్రియాల గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఎదునోజు రాము తండ్రి కీ?శే? ఎదునోజు వీర బ్రహ్మచారి ఏకాదశ దినకర్మలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ముత్యాల మహిపాల్ రెడ్డి,పగిళ్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవా దళ్ ను బలోపేతం చెయ్యాలి:-సేవాదళ్ జిల్లా ఇంచార్జి మహంకాళి దాస్

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.25,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక రహదారి బంగ్లా లొ కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్రాష్ట్రసేవాదళ్ ఉపాధ్యక్షులు మహంకాళిదాసు హాజరై మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాలమేరకు దశాబ్ద ఉత్సవాలు నవంబర్ 20 గాంధీభవన్లో రాష్ట్రవ్యాప్తంగాపదివేలమందిసేవా దళ్ కార్యకర్తలతో జరిగే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ఐదు వందల మంది సేవా వాలంటరీస్ హాజరైయ్యేవిదంగాకృషిచెయ్యాలని,గ్రామీణ,మండల, టౌన్ బూత్ స్థాయి కమిటీలు వేసి బలోపేతం కొరకు కృషి చేయాలని,రానున్న రోజుల్లో సేవాదళ్ పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుంది నామినేట్





పోస్టులలో కూడా రాష్ట్ర అధ్యక్షులు మేరకు పిసిసి అధ్యక్షులతో మాట్లాడి ప్రత్యేకంగా పనిచేసిన వారికి గుర్తింపు ఉంటదని నామినేట్ పదవులు అవకాశాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిందని,అదే టబి ఆర్ఎస్ పాలనలో 35000 ఉద్యోగాలు 10 సంవత్సరాలు పట్టిందని అన్నారు.రానున్న రోజుల్లో పార్టీ పటిష్ట కొరకు పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపల్ ఎన్నికలు బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమము లో రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,శ్రీనివాస్ రెడ్డి,పిసిసి జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్,భువనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్,యాదాద్రి జిల్లా అధ్యక్షులు సామల రవీందర్,జనగాం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్,మహిళా అధ్యక్షురాలు కాలియా స్వాతి,కాంగ్రెస్ సేవాదళ్ మహిళా జిల్లా అధ్యక్షులు చప్పుడు శిరీష,ఉమారాణి బ్లాకుఅధ్యక్షులునరసింహ,వేషాలరాజు,యాదగిరిగుట్ట ప్రెసిడెంట్ రాజేష్,తుర్కపల్లి ప్రెసిడెంట్ రాజు గౌడ్,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి పోలీస్ స్టేషన్ లో మీట్ యువర్ ఎస్పి కార్యక్రమం

## పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పి

అక్టోబర్ 25 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల త్వరితగతన పరిష్కారం కొరకే పోలీస్ లు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే విధంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను చూసి దూర ప్రాంతాల ప్రజలకు మండల స్థాయిలోనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.
పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిసరాలు, స్థితిగతులు గురించి యస్ఐ బి. యాదయ్యని అడిగి తెలుసుకుని, రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, భాదితులకు తగు న్యాయంజరిగేలా పనిచేయాలని ఆదేశించారు.
పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని






చేయాలని,అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు.అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీసు స్టేషన్ పనులను పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన ముగించాలని అన్నారు.
అనంతరం బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు చింతపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు జిల్లా ఎస్పీనీ స్వయంగా కలిసి దరఖాస్తులను అందజేశారు. పోలీసు స్టేషన్లో నిర్వహించిన మీట్ యువర్ ఎస్పి కార్యక్రమానికి మండల పోలీసు స్టేషన్ పరిధిలోని విశేష స్పందన వచ్చింది.జిల్లా ఎస్పి పిర్యాదారులతో సమస్యల పట్ల ముఖాముఖి మాట్లాడి, పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని దీని కొరకు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిస్కరించుటయే ద్యేయంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్లో మీట్ యువర్ ఎస్పి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట దేవరకొండ డి.యస్.పి గిరిబాబు, సి.ఐ నవీన్ కుమార్, యస్.ఐ యాదయ్య మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి కమిషన్ బృందం ముందు బీ సీ మహిళలు హాజరై వినతి పత్రాలు

## అందజేయాలి:-బిసి మహిళా సంఘాలు

ఖానాపూర్ నియోజక వర్గం
( జనసముద్రం న్యూస్ )అక్టోబర్ 25
స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల పెంపు అంశంపై రాష్ట్ర బీసీ కమిషన్ కార్యవర్గంక్షేత్రస్థాయిపర్యటనలకుఉపక్రమించినందున బీసి కులాల ఉద్యమ పోరాటం సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు కుమ్మరి కోదూరి లీలావతి ప్రజాపతి మాట్లాడుతూ
ఈనెల 28వ తేదీ నుండి జిల్లాల వారీగా బీ సీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు పర్యటనలు చేపట్టనున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ల ప్రాంగణంలో బహిరంగ విచారణ చేపట్టనున్నారు తొలుతగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పర్యటనలో తొలి భాగముగా వస్తున్నారు బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ మరియు సభ్యులు రాపోలు జయప్రకాష్ తిరుమలగిరి సురేందర్ రంగు బాల లక్ష్మి సభ్య



కార్యదర్శి బాల మాయ దేవీలతో కలిసి వస్తున్నారు.
ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాలు సంక్షేమ సంఘాలు వివిధ పార్టీల నాయకులు. మహిళా నాయకురాల్లూ హాజరై వినతి పత్రాలు అందజేయుటకు భారీ సంఖ్యలో వివిధ కుల సంఘాల నాయకులు మహిళా నాయకురాల్లు హాజరుకావాలని ఈ సందర్భంగా లీలావతి కోరుతున్నారు. సాధారణ ప్రజలు కూడా హాజరై బీసి రిజర్వేషన్ల సాధనకు బీసీ కులాల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అందులో బీ సీ కులాల మహిళలకు కూడా 33 లో సగం భాగం 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేయాలని కోరారు
ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం మహిళా నాయకురాలు న్యాయవాది పేరం అలేఖ్య తరిగొప్పుల లక్ష్మి మహేందర్ కుమ్మరి మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు బాలమణి తదితరులు పాల్గొన్నారు

# గవర్నర్ శ్రీ జీష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

జనసముద్రంఅక్టోబర్ 25 బ్యూరో చీఫ్
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య దర్శనానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీ జీష్ణు దేవ్ వర్మ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు. అనంతరం ఐటీసీ పిఎస్పిడి వారి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్ష, రక్తహీనత ఉన్నవారికి ఎలక్ట్రో ప్రాసెస్ పద్ధతి ద్వారా ఉచిత చికిత్స కేంద్రాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ జీష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తో పాటు ఎంపీ శ్రీపొరిక బలరాం నాయక్ , రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ శ్రీ పొదెం వీరయ్య





ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో శ్రీ రాహుల్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గౌరవాధ్యక్షులు డా..కాంతారావు , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్స్, తదితర అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి స్కూల్స్, ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి గృహాలు తనిఖీ

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ అక్టోబర్ 25
మహబూబాబాద్ జిల్లా నెల్లి కుదురు మండల కేంద్రము లో ని తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్కూల్ మరియు ఎర్రబెల్లిగూడెం అంగన్వాడి స్కూల్స్, ప్రాథమికోన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన మరియు



పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మెరుగైన ఫలితాలు కోసం నిరంతరం మంచి విద్య ను అందించాలని టీచర్లు కు సూచించారు. చుట్టూ పరిసరాలు పరిశుభ్రతని నిర్వహించాలని, వేడి వేడి భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

# షేక్ సైదా మరణం సిఐటియు సంఘానికి తీరనిలోటు

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ అనుబంధ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా(43) వీరికి భార్య, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. సైదా మరణం కార్మిక సంఘానికి తీరని లోటు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమన్న గౌడ్ అన్నారు.

శుక్రవారం నేలమర్రి గ్రామం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమన్న గౌడ్ మాట్లాడుతూ షేక్ సైదా అకాల మరణం సంఘానికి తీరని లోటు అని అన్నారు.భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ సంఘాన్ని ఈ ప్రాంతంలో బలోపేతం చేయడానికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి పోరాడిన వారు అన్నారు.



మునగాల మండల భవన నిర్మాణ కార్మిక సంఘానికి అధ్యక్షుడుగా పని చేసినారు వీరి మరణం భవన నిర్మాణ కార్మిక సంఘానికి సిఐటియు అనుబంధ సంఘానికి తీరని లోటు అని అన్నారు వీరి భౌతిక దేహం పైన సీఐటీయూ జెండాను కప్పి వారికి సంతాపం తెలియజేస్తూ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు ) అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి నాగేంద్రబాబు, షేక్ హుస్సేన్, కోల ఆంజనేయులు అల్లి నాగరాజు, బి రమణయ్య వెంకటేశ్వర్లు, వెంకన్న,గోవర్ధన్, ఏసోబు, సుందరయ్య, రాజేష్, నాగేంద్రబాబు, లింగస్వామి, అల్లావుద్దీన్, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారానికి ఎంపికైన పోలేపాక సురేందర్..

**- జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని..**
**- ఎంపికైనట్టు తెలిపిన దైద వెంకన్న ..**
**- ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, పరిష్కరిస్తున్న సురేందర్..**
**- గాయకుడిగా ప్రజలతో మమేకమై..**
**- వినియోగదారుల హక్కుల సంస్థ నేషనల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు,....**

జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, అక్టోబర్ 25: స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ ప్రథమ హోం శాఖ మంత్రి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్‌జయంతిఉత్సవాలుపురస్కరించుకొని వినియోగదారుల హక్కుల సంస్థ నేషనల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు పోలేపాక సురేందర్ కు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారానికి ఎంపికయ్యారని సూర్యాపేటకు చెందిన హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్



అకాడమీవ్యవస్థాపకఅధ్యక్షులుదైదవెంకన్నతెలిపారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులోని చిక్కడపల్లి నందు త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో హోప్...ఆధ్వర్యంలోఈ నెల 27వ తేదీన తెలంగాణ బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ప్రముఖులు,అధికారులు, కవులు,కళాకారులు పాల్గొనే కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా పోలేపాక సురేందర్ పాల్గొని పురస్కారం అందుకోనున్నారు. ఈఅవార్డుప్రముఖులచేతులమీదు గాఅందుకోవడానికి కారణం..వినియోగదారుల హక్కుల సంస్థ నేషనల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షునిగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నల్గొండ జిల్లా జాయింట్ సెక్రటరీగా ప్రజలను చైతన్యవంతులుగా చేస్తూ,ఎన్నో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, గాయకుడిగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ, సమాజంలో జరుగుతున్న కల్తీ మోసాలపై బాధ్యతగా ప్రభుత్వ అధికారులతో మమేకమై కృషి చేశారని దైద వెంకన్న,అనిత తెలియజేశారు.

# ఆలయాల్లో దొంగతనాలు చేసే దొంగల అరెస్ట్

జన సముద్రం న్యూస్, కోహెడ అక్టోబర్ 25:
(కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పరిధిలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో దొంగతనాలు చేస్తున్న ముగ్గురు యువకులను పట్టుకున్నట్లు ఎస్సై పి అభిలాష్ శుక్రవారం తెలిపారు.

వివరాల్లోకెళ్తే. కోహెడ మండలంలోని కోహెడ బస్టాండ్ వద్ద వాహనాలు తలికి చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా టీవీఎస్ ఎక్సెల్ పై సముద్రాలనుండికోహెడవైపువస్తుండగాపోలీసువారిని చూసి వారు పారిపోతుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారిని విచారించగా కోహెడ మండల పరిధిలోని శనిగరం, చంచల్ చెరువుపల్లి, కూరెళ్ళ, నాగ సముద్రాల గ్రామాల్లోనూ, చిగురుమామిడి మండలంలోని నవాబుపేట కొండాపూర్ లోనూ అలాగే గన్నేరువరం మండలంలోని పలు గ్రామాల్లో పలు దొంగతనాల తో వీరికి సంబంధం ఉన్నట్లు తేలిందని ఆయన వివరించారు. . కోహెడ



మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన రేగుల శ్రీనివాస్ తన స్నేహితుడైన పెసరు పరశు రాములు తో కలిసి శనిగరంలోని పెద్దమ్మ దేవాలయం, కూరేళ్ల గ్రామంలోని ఎల్లమ్మ టెంపుల్ , చంచల్చెరువు పల్లి లోని సీతారామ సీతారామచంద్రస్వామి ఆలయంలో తలుపులు తాళం పగలగొట్టి గుడిలలోకి వెళ్లి దేవీ దేవతలను విగ్రహాల మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగలించి నట్లు తేలిందని ఎస్ఐపి అభిలాష్ వివరించారు. అలాగే చిగురుమామిడి గన్నేరువరం మండలాల్లోని పలు దొంగతనాలు చేసినారని ఒప్పుకున్నారని, వారు చేసిన దొంగతనాలు వచ్చిన డబ్బులను తాగుడుకు జల్సాలకు ఖర్చు చేసినట్లు తేలింది వారు దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ అనే వ్యక్తికి విక్రయించినట్లు విచారణలు తేలిందని తెలిపారు. వారు అమ్మగా కొంత బంగారాన్ని చంచల్ చెరువు పల్లి గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో దొంగతనం చేసిన పుస్తెలను, కూరెల్ల గ్రామంలోని ఎల్లమ్మ విగ్రహం మెడలో నుండి తీసిన పుస్తెలను అమ్మినటువంటి షేక్ ఇమామ్ నుండి రికవరీ చేసి కోర్టుకు అప్పగించడం మైనదని, ఇట్టి దొంగతనాలకు పాల్పడిన రేగుల శ్రీనివాస్, పెసరు పరశురాములను , అటు దొంగ సొత్తును కొన్న షేక్ ఇమామ్ ను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించనట్లు ఎస్సై అభిలాష్ వివరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం

కంగ్టి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25:

మండల పరిధిలోని తడ్కల్ గ్రామం మరియు జంగి(కె ) గ్రామాలలో ఈరోజు ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినగౌరవలినారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే

మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే మ ప్రభుత్వ ధ్యేయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం విషయంలోరైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు అది ఆదేశించడం జరిగింది, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గతం లో క్వింటాలుకు ఐదు నుంచి ఆరు



కిలోల కడతాను తీసేవారు కానీ ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చినప్పటినుండి క్వింటాలుకు కేవలం సంచితో సహా ఒక కిలో కడత మాత్రమే తీయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగింది, రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఐకేపీ అధికారులు,మరియుమల్లారెడ్డిమండలఅధ్యక్షులు,మనోహర్, బలప్పా,పెద్ద మల్ల రెడ్డి,మనోహర్ మాజీ సర్పంచ్, కృష్ణా రెడ్డి,వీరేశం, అమీద్ డాక్టర్,ఆకుల రాములు,గుండె రావు పాటిల్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి పెద్దకాపు,బాగా రెడ్డి,వెంకట్ రావు పాటిల్,సునీల్ పాటిల్, కాజా సాబ్,అషన్న, మశ్నప్ప,తుకారాం, చంద్రన్న,తదితర మండల గ్రామ,నాయకులు పాల్గొన్నారు

# బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వ్యక్తిత్వవికాస తరగతుల శిక్షణ

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్. 25,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనంతరం గ్రామంలో వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 2 రోజులు వ్యక్తిత్వ వికాసం,నైతిక విలువలు,మెడిటేషన్ మీద శిక్షణ తరగతులను నిర్వహించారు.మౌంట్ అబూ నుండి విచ్చేసిన బికె.దిల్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో లక్ష్యాన్ని పెట్టుకుని దానిని సాధించేందుకు ప్రయత్నం చేయాలని తెలిపారు.మెడిటేషన్ చేయడం వలన మనలో మానసిక స్థిరత్వం వస్తుందని తెలిపారు. బ్రహ్మకుమారీస్ స్థానిక శాఖ ఇంచార్జ్ బికె.నాగలక్ష్మి



విద్యార్థులకు మెడిటేషన్ సాధన చేయించారు.

ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇన్స్టిట్యూషన్ సీఈఓ దరిపల్లి ప్రవీణ్ కుమార్,ఎం.బాలేశ్వర్,బికె.రమేశ్వర్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి జూనియర్కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు,మరియు



విద్యార్థులు,శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు విద్యార్థులు,కృషి ఐటిఐ అండ్ పారామెడికల్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారానికి ఎంపికైన దైద శ్రీనివాస్..



**- ఎంపికైనట్టు తెలిపిన దైద వెంకన్న..**
**- డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తా..**
**- సామాజిక కార్యక్రమాలు,... బడుగు, బలహీన వర్గాల కోసం కృషి సామాజిక కార్యకర్త దైద శ్రీనివాస్..**

జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, అక్టోబర్ 25:

సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారానికి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త దైద శ్రీనివాస్ ఎంపికైనట్లు సూర్యాపేటకు చెందిన హోప్ స్వచ్ఛంద సేవా సమితి,సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న తెలిపారు. అనేక సామాజిక కార్యక్రమాలు, సామాజిక ఉద్యమాలలో, స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొని తన వంతు బాధ్యతగా కృషి చేసినందుకు, బడుగు,బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకు వెళ్తూ అనేక కార్యక్రమాలను నిర్వహించినందుకు గుర్తింపుగా ఈ అవార్డు కు ఎంపికయ్యారు. ఈ నెల ఆదివారం 27వ తేదీన హైదరాబాదులోని చిక్కడపల్లి త్యాగరాజ గాన సభలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ& రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేయునట్లు తెలిపారు. ఈ అవార్డు రావడానికి నాకు అన్ని విధాలుగా సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఎంపిక చేసినందుకు దైద వెంకన్న కు దైద శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

# ఆన్లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోవద్దులి

**- అప్పులు తెచ్చి ఆర్థిక సమస్యల్లో కోరుకుపోవద్దు**
**- ఆన్లైన్ మోసాలపై మండల ప్రజలు తగిన జాగ్రత్త వహించాలి**
**.ఎస్సై ప్రవీణ్ కుమార్**

మునగాల ప్రతినిధి, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25 సామాజికమాధ్యమాలవేదికగా విపరీతంగా పుట్టుకొస్తున్న ఆన్ లైన్ యాప్ లో ఆర్థికంగా పెట్టుబడులు పెడితే తిరిగి రెట్టింపు నగదు వస్తుందని అపోహలని మండల ప్రజలు ఎవరు నమ్మి మోసపోవద్దని మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, మండలంలో ఈ మధ్యకాలంలో ఆర్జిఏ యాప్ పేరుతో ప్రజలు పెద్ద ఎత్తున సమూహంగా ఒకరి నుండి మరొకరు అత్యాశకు పోయి వేల రూపాయలుఅప్పులు తీసుకువచ్చి ఆర్థికంగా పెట్టుబడులు పెట్టారని తీరా చూస్తే రెండు రోజుల క్రితం ఆర్జిఏ యాప్ సంస్థ ఎత్తివేయడంతో మండల ప్రజలు గగ్గులు పెడుతున్న పరిస్థితి మన కళ్ళ ముందు కనిపిస్తుందని, కావున నేటి ప్రస్తుత పరిస్థితుల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకునే అనేక సోషల్ మీడియా యాప్ లు నడుపుతున్న సంస్థలు ప్రజల్ని మోసం చేసేందుకు రకరకాల పద్ధతుల్లో ప్రయత్నిస్తుంటారని, మండల ప్రజలు తగిన జాగ్రత్త చర్యలతో అత్యాశకు పోయి సోషల్ మీడియా వేదికగా వచ్చే ఆన్లైన్ యాప్ ల నందు




ఎలాంటి పెట్టుబడులు పెట్టడం గాని లేదా ఇతర ఆర్థిక లావాదేవీలు కొనసాగించడం కానీ చేయవద్దని వారన్నారు, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఇలాంటి యాపుల్లో చేరాలని ప్రచారం చేసిన ఒత్తిడి తెచ్చిన వారి వివరాలని స్థానిక పోలీసులకు అందించాలని , అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బుని ఇలాంటి ఆన్లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టి సంస్థలు బోర్డులు తిప్పేసిన తర్వాత తీవ్రంగా నష్టపోయి ప్రజలు ఆర్థిక సమస్యల్లో కోరుకపోవద్దని వారు సూచించారు.

# అకాల వర్షాలతో పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

దామరచర్ల మండలం.అక్టోబర్ 25.
(జనసముద్రం న్యూస్):

మండల వ్యాప్తంగా అకాల వర్షాలతో పంట నష్టం జరిగిన పొలాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించి రైతులను పరామర్శించారు,అనంతరం వారు మాట్లాడుతూ

అధికారులకు,ప్రభుత్వానికి పంట నష్టం గురించి తెలియచేసి నష్టపోయిన ప్రతి రైతుకి తగిన నష్టపరిహారం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు,రైతులు ఎవరు అధైర్య పడవద్దని ఇది రైతు ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నను ఎప్పుడూ అండగా నిలబడతామని అన్నారు, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పర్యటనతో రైతులు



హర్షం వ్యక్తం చేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# భీమారం మండల నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్



జనసముద్రం న్యూస్ భీమారం:

భీమారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్వేతను శుక్రవారం రోజున భీమారం మండల కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు, శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీస్ డిపార్ట్ మెంట్ కి ,పూర్తిగా సహకరిస్తామని భీమారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ దాసరి సంపత్ తెలిపారు ,

ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వారియర్స్ కోట రవి , దాసరి నరేందర్, బి లక్ష్మణ్, జాడి రాజు, దారావత్ రమేష్, భవన్, సంపత్, వెంకటేష్, ప్రసాద్, మహేష్, బోయిరి లక్ష్మణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం మండలం ఎంపీడీవో మధుసూదన్ శుక్రవారం రోజున దాంపూర్ గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీ చేశారు గ్రామంలోని పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించి వంట శాల నిర్వహించే వారికి పలు సూచనలు చేశారు వారి వెంట ఉపాధి హామీ ఈసీ శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వేముల శ్రీనివాస్ ఉన్నారు





Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ధర్మసమాజ్ పార్టీ ప్లీనరీ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### మునగాల మండలం కన్వీనర్ పిడమర్తి నరేష్



మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్
నవంబర్ 3న హైదరాబాదులో ని ఆదిభట్లలో నిర్వహించి తలపెట్టిన ధర్మసమాజ్ పార్టీ మొదటి ప్లీనరీ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మునగాల మండలం కన్వీనర్ పిడమర్తి నరేష్ మహారాజ్ పిలుపునిచ్చారు మునగాల మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీముఖ్య కార్యకర్తల సమావేశా న్ని నిర్వహించి మాట్లాడుతూ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల ప్రకారం మునగాల మండలంలోఅగ్రవర్ణ భూస్వామ్య వ్యవసపై బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలు యుద్ధం చేయాలని మరియు 90 శాతం అనగారిన ప్రజలు తమ సొంత రాజ్యా న్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పిడమర్తి ఏసు, పాత కుంట్ల వెంకటేష్, పాత కుంట్ల విజయ్, బత్తిని నవీన్ , ఎస్ కే రఫీ, ఉప్పరి సందీప్, మామిడి ఏసు, మామిడి నరసింహ, బెనర్జీ పాల్గొన్నారు

## మండల అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలి

బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 25 :
నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టి నే ఎంపీ డివో రమాదేవి కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల పార్టీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. మండల అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలని రాజకీయాలకు అతీతంగా మండల ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు, మాజీ మండల అధికార ప్రతినిధి ప్రేమ కుమార్, ముష్టికుంట్ల గ్రామ



అధ్యక్షుడు ఎస్.కె షరీఫ్, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె నభి సాయిబు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ లో మహా రుద్రాభిషేకం




జనసముద్రం న్యూస్ అక్టోబర్ 26
( హుజూర్నగర్ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్ )
మహా శివునికి మహా రుద్రాభిషేకం హుజూర్నగర్ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు ఉన్నత పాఠశాలలో ఈ ఆదివారము (అక్టోబర్ 27) 45 మంది నాగ సాధువులచే 8 అడుగుల మట్టితో తయారుచేసిన శివలింగానికి జల ఫల పంచవృతములు అభిషేకాలు మహా అద్భుతం కార్యక్రమం జరుగుతున్నది ఇట్టి రుద్రాభిషేకం నిర్వహణ మనం కనులారా చూసేందుకునిర్వహణ కమిటీ
ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినారు ముందు మిత్ర కుటుంబ సమేతంగా మహా రుద్రాభిషేకంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ...
మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ హుజూర్నగర్

## చింతపల్లి మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు

అక్టోబర్ 25 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు ఆదివారం వనస్థలిపురం ప్రసిద్ హాస్పటల్ మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రసిద్ హాస్పిటల్ చైర్మన్ చైతన్య రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉపయోగపరచుకోవాలని అన్నారు .ఈ వైద్య శిబిరంలో న్యూరో సర్జరీ ,ఆర్థోపెడిక్స్ పీడియాటిక్స్, జనరల్ సర్జరీ, డయాబెటాలజీ, న్యూరాలజీ, మొదలగు విషయాలపై వైద్యుల చేత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.
మండలములోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఎంపీ రఘువీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరుకానున్నట్లు తెలియజేశారు.

## పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి



దామరచర్ల మండలం.అక్టోబర్ 25.
(జనసముద్రం న్యూస్):
మండల పరిధిలోని పలు గ్రామాలలో అకాల వర్షానికి వరి పంటలు పడిపోయిన రైతుల పంట పొలాలను సిపిఎం పార్టీ మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పరిశీలించారు,అనంతరం వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం ఆదుకోని నష్టపరిహారం అందజేయాలని దేశానికే వెన్నుముక్క అయినటువంటి రైతన్నకు ఇలాంటి పంట నష్టాలు జరగడం చాలా బాధాకరమన్నారు,
అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే రైతులను ఆదుకోవాలని అన్నారు.వారి వెంట రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు మాలోతు వినోద్ నాయక్,శశిధర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు కోటిరెడ్డి,భైరం దయానంద్,మట్టయ్య,రైతులు భాగ్యా,హనుమాన్,పీక్య,శేఖర్,చిన్నరెడ్డి తదితరులు ఉన్నారు.

## ధాన్యం తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 25:
మండల పరిధిలో చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీ లో మార్కెటింగ్ చెక్ పోస్ట్ అంతర్రాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, బోనకల్ ఎస్సై మధుబాబు, సివిల్ సప్లై డీ టీ రామచంద్రరావు, ఆర్ ఐ లక్ష్మణ్ లు ప్రారంభించారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు రాకుండా కట్టడి చేయడం కోసమే, లక్ష్యంగా చేసుకొని చెక్ పోస్ట్ ల ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో, ఏఈఓ



త్రివేణి,పంచాయతీ సెక్రెటరీ శివశంకర్, చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు, గ్రామస్తులు, గ్రామపెద్దలు , తదితరులు, పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కాట్రపల్లి గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన మైస కరుణాకర్

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25
(హుజురాబాద్ కరీంనగర్ ప్రతినిధి ) :
కాట్రపల్లి గ్రామంలో ఈరోజు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వంతడుపుల బాబు, సభాధ్యక్షులు మాడుగుల ఓదేలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది.
అందులోభాగంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంఘంకాట్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మైస కరుణాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ఉపాధ్యక్షులుగా మాడుగుల సురేష్, అంబాల పరమేశ్వర్,ప్రధానకార్యదర్శి సంఘాల రాజ్ కుమార్ , సంయుక్త కార్యదర్శి తోగరు సంపత్ కోశాధికారి గా వేల్పుల అశోక్, ఆర్గనైజర్ గా రావుల శ్రీనివాస్ , ప్రచార కార్యదర్శి సబ్బని రమేష్ ,కార్యవర్గ సభ్యులు మైస కుమారస్వామి, మైస సుధాకర్ ,



మాడుగులవెంకటస్వామి, రావుల వెంకట్ ,సంఘాల రాజు , సంఘాల రవీందర్, మైస శ్రీనివాస్, మైస మల్లయ్య, రాట్ల రవీందర్ లు కాసగోని కిరణ్ కుమార్ , తొగరు బిక్షపతి,తొగర్ స్వామి,తొగరు శివకృష్ణ, తొగరు మోహన్, తొగరు సునీల్ , తొగరు సురేష్, తొగురు రాజేందర్, తొగరు ప్రదీప్, తొగర్ సుధాకర్, మాడుగుల కోటేశ్వర్ , మాడుగుల జోతిశ్వర్ , మైస రాజేందర్, మాడుగుల నిఖిల్ , మైస రమేష్ , మైస అనిల్ , మైస పర్శురాం, మైస స్వస్తిక్ సాయి , అందేశ క్రాంతి కుమార్ , అందేశ ప్రవీణ్, సంఘాల సాయికిరణ్ , మైస సుధాకర్, మైస సుధాకర్, మైస వేణు, మైస అర్జున్ , మైస అశోక్, మైస ప్రభాకర్, గంగారపు వేణు , మైస విష్ణు, నమిండ్ల కిరణ్ , మైస చరణ్, మైసూర్ సతీష్, మైస సంపత్ , దాట్ల శ్రీకాంత్ , వేల్పుల శ్రీనివాస్, సంఘాల యశ్వంత్, మైస సంతు, మైస మధుకర్, మాడుగుల కార్తీక్,పోగుల మనోజ్ , మాడుగుల అరవింద్, మైస వెంకటేష్, మైస ప్రశాంత్, మైస రాకేష్, ఎడ్ల నాగరాజు, మైస శ్రీధర్, మైస శ్రీకాంత్, మైస శ్రీనివాస్, మాడుగుల సిద్ధార్థ, మాడుగుల బన్ని, మైస అజయ్ , సంఘాల శ్రీను, సంఘాల రమేష్, మైస జయకృష్ణ, మైస శ్రీనివాస్, ఎన్నికైనారు ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సభ్యులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు వినతి పత్రం అందజేత..

**- కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి.**
**- చైర్మన్ కు విజ్ఞప్తి చేసినబీసీ నేత జాజుల లింగం గౌడ్..**

జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, అక్టోబర్ 25: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన సర్వేను వేగవంతం చేసి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజ్వేషన్లను కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

**జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ..**

సమగ్ర కులగణనపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత




ప్రచారం కల్పించాలని మీడియా ద్వారా ప్రతి పల్లెకు,ప్రతి బస్తికి చేరుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించడానికికమిషన్ప్రణాళిక రూపొందించాలని వారు కోరారు.తక్షణమే ప్రశ్నావళిని రూపొందించి మార్గదర్శకాలు విడుదల చేసి వారి యొక్క సామాజిక,ఆర్థిక, రాజకీయ స్థితిగతులను లెక్కించాలని ఆయన కోరారు.రాష్ట్ర బీసీ కమిషన్ ఈనెల 28వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బీసీ కులాలను అధ్యయనం చేయడం కోసం చేపట్టనున్న జిల్లాల పర్యటనకు బీసీ సంఘాలు,కుల సంఘాలు, ఉద్యోగ యువజన మహిళ సంఘాలు సయుంక్తంగా మద్దతు తెలుపుతున్నాయని కమిషన్ పర్యటనను పూర్తిగా విజయవంతం చేయాలని రాష్ట్రంలోని బీసీ శ్రేణులకు ఈ సందర్భంగా లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. బీసీ కమిషన్ ని కలిసిన వారిలో తెలంగాణ కల్లు గీత వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్న గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్య, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి,ఉపాధ్యక్షురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## స్టాంపు వేసాను కదా సంతకం ఎందుకు..?

### పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ ఇన్వార్డ్ లో ఇష్టారాజ్యంగా పనిచేస్తున్న శారద

<u>**శారద పై పలు ఆరోపణలు వస్తున్న పట్టించుకోని ఉన్నత అధికారులు**</u>

జనసముద్రం న్యూస్ :అక్టోబర్ 25
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ లో తేదీ:24 అక్టోబర్ 2024 గురువారం రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి జిల్లా ప్రజలు సమస్యలపై కలెక్టర్ కు ఫిర్యాదు ఇచ్చే సమయంలో ఒక ఫిర్యాదుదారుడు కలెక్టర్ కోయ శ్రీహర్ష తో వారి సమస్యను విన్నవించుకొని తర్వాత కలెక్టరేట్ కార్యాలయం ఇన్ వార్డుకు వెళ్లి అక్కడ మరొక నఖలు ఫిర్యాదు పత్రాన్ని ఇచ్చిఫిర్యాదుపై స్టాంపు సంతకం చేసి ఇవ్వమన్నారు. అప్పుడు ఇన్వార్డులో ఫిర్యాదు దరఖాస్తులను ప్రతిరోజు తీసుకుంటున్న శారద ఫిర్యాదుదారుడుతో కలెక్టర్ కు ఇచ్చారు కదా మళ్లీ ఇక్కడ ఇవ్వడం ఎందుకు? అవసరం లేదుపో అన్నారు. దరఖాస్తుదారుడు మేము కలెక్టర్ ఇచ్చినట్టుగా మాకు సాక్ష్యంగా ఉంటుందని చెప్పగా వారు ససేమిరా వినకుండా అవసరం లేదు పొమ్మన్నారు. కానీ దరఖాస్తుదారుడు వినకుండా ఒక జిరాక్స్ మీరు తీసుకోండి ఒక జిరాక్స్ పై స్టాంపు సంతకం చేసి ఇవ్వండి అని మళ్లీ మళ్లీ చెప్పడంతో చిరాకు పడుతూ కార్యాలయం స్టాంపు మాత్రమే వేసి సంతకం చేయకుండా ఇచ్చారు.




సంతకం చేయలేదని మళ్లీ అడిగితే స్టాంపు వేసాను కదా మళ్ళీ మళ్లీ ఎందుకు విసిగిస్తారు. అనడంతో దరఖాస్తుదారుడు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని నేరుగా సమీకృత కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ కి తెలుపగా వారు స్పందించకపోగా ఈ విషయాన్ని కలెక్టర్ కే చెప్పమన్నారు. ఆ తర్వాత నేరుగా కలెక్టర్ దగ్గరికి వెళ్తే అటెండర్స్, సెక్యూరిటీ కలెక్టర్ ను కలిసే సమయం అయిపోయింది. వెయిట్ చేయండి మళ్లీ పిలుస్తాము అన్నారు. అంతటితో దరఖాస్తుదారుడు నేరుగా కలెక్టర్ సిసి సురేందర్ దగ్గరికి వెళ్లి ఇన్వార్డులో ఫిర్యాదుదారులు ఇచ్చే దరఖాస్తులపై స్టాంపు మాత్రమే వేస్తున్నారు సంతకం చేయట్లేదని తెలుపగా మీరే సంతకం చేయమని అడగాలి. మమ్మల్ని అడిగితే ఎలా అక్కడికి వెళ్లి అడగండి అని నిర్లక్ష్యంగా మాట్లాడారని ఇన్వార్డులో పనిచేసే శారద ఉద్యోగి పై గతంలో కూడా ఫిర్యాదుదారులు ఇచ్చే దరఖాస్తులపై తేదీలు తప్పుగా వేశారని , ప్రతిరోజు మధ్యాహ్నం సాయంత్రం ఉద్యోగ విధుల సమయాల్లో ఇన్వార్డు నుండి బయటకు వచ్చి కలెక్టరేట్ చుట్టూ పరిసరాలలో నడుస్తూ నిరంతరం ఫోన్ మాట్లాడుతూ ఉంటుందని ఇన్వార్డులో పని చేసే ఉద్యోగులు ఎవరు బయటకు రాకుండా విధులు నిర్వహిస్తే ఈ శారద మాత్రం ఒక రోజులో 4 లేదా 5 సార్లు బయటకు వచ్చి తిరుగుతూ ఫోన్ మాట్లాడుతుందని ఈ శారద పై ప్రజల నుండి అధికారుల నుండి ఆరోపణలు వస్తున్న ఉన్నతాధికారులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఒక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే దరఖాస్తుదారుల పట్ల పరిస్థితి ఇలా ఉంటుందా? హుందాగా వివరించాల్సిన ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అట్టి ఉద్యో గిపై ఉన్నత అధికారులకు చెప్పిన ఎవరు పట్టించుకోలేదని ఫిర్యాదుదారుడు వాపోయారు.

## దళారులను నమ్మొద్దు కంగ్టి రైతులు మనూర్ ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లో మీ సోయా పంటను విక్రయించాలి

### ఏఎంసీ మనూర్ కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ స్వప్న



కంగ్టిప్రతినిధి,జనసంద్రంన్యూస్ అక్టోబర్ 25 సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం లోని రైతులు తమ సాయా పంటను డీసీమ్స్ నాగల్గిద్దా పరది లోని ని ఏంచేస్తునావు మనూర్ గోదాం నందు కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నారు, ఈ కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ గా స్వప్నా, సిబ్బంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోయా పంటను గత వారం నుండి కొనుగోలు నిర్వహిస్తున్నారు, ఇంఛార్జ్ స్వప మాట్లాడుతు నాణ్యత ప్రమాణాలు పాటించి సొయా తేమ శాతం 10-నుండి 12%ఉండాలని రైతులకు కోరారు. ప్రభుత్వం మద్దత్తు ధర 4892 కేటాయించిందని, రైతులు గతం లో తమ పంటను ఆన్లైన్ లో నమోదు చేసుకున్న పంటల వివరాలను చూసుకొని కొనుగోలు కేంద్రం వద్ద తమ సొయా తేమ శాతన్ని పరిక్షించుకొని , తేదీల వారిగా టోకెన్ తీసుకోవాలని తెలిపారు, ఎక్కరానికి, పది క్వింటల్ సొయా మాత్రమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ఎవరూ కూడా దళారులతో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లో అమ్ముకొని లాభం పొందాలని సూచించారు, ప్రతి రైతు ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లో మీ సోయా పంటను అమ్ముకొవాలని కోరారు ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు





జనసముద్రం న్యూస్ భీమారం:
పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా భీమారం పోలీస్ ఆధ్వర్యంలో భీమారం బస్టాండ్ ప్రాంతంలో పోలీస్ కళాబృందం చే పోలీస్ అమరవీరుల త్యాగాల పై వారు సంఘ విద్రోహ వ్యక్తుల చేతులలోవీరమరణం పొందడం జరిగిందని కళాజాత ద్వారా ప్రజలకు తెలియపరచడం జరుగుతుందని భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు ఈ కార్యక్రమంలో భీమారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## హుజూర్నగర్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

<u>జనసముద్రంన్యూస్ అక్టోబర్ 26 (ఆర్సిరిపోర్టర్ అలవాలరవికుమార్ )</u>
హుజూర్నగర్ టౌన్ గౌరవ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి క్యాంప్ ఆఫీస్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరగని నాగన్న గౌడ్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు హుజూర్నగర్ పట్టణంలోని ఆరో వార్డు చెందిన తోట అరుణ మరియు పెండం నరేష్ 3700 మరియు2200 సంబంధించినచెక్కులు ను గౌరవ మంత్రి గారి నివాసంలో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపినారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలియజేసినారు శ్రీఉత్తమ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసినారు పాల్గొన్నవారు బూతు ఇంచార్జ్ పట్టణ ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి ముదిరాజ్ తోట వీరబాబు ములకలపల్లి లక్ష్మణ్ గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## ఈ సంవత్సరం మాకు ప్రత్యేకం: నాగార్జున



దివంగత ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరుతో ఇస్తున్న ‘ఏఎన్‌ఆర్’ అవార్డు వేడుకని ఈ నెల 28న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 20న ఏఎన్‌ఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ‘ఏఎన్‌ఆర్’ అవార్డుని హీరో చిరంజీవికి ఇవ్వనున్నట్లు నాగార్జున పేర్కొన్న విషయమూ తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం చిరంజీవిని కలిసిన నాగార్జున అవార్డు వేడుకకి రావాలంటూ ఆహ్వానించారు.“మా నాన్న ఏఎన్‌ఆర్‌గారి శత జయంతి వేడుకలు జరుపుకుంటున్న ఈ సంవత్సరం మాకు చాలా ప్రత్యేకమైనది. ఈ మైలురాయికి గుర్తుగా ఈ అవార్డు వేడుకకి అమితాబ్ బచ్చన్‌గారు, చిరంజీవిగారిని ఆహ్వానించడం ఆనందంగా ఉంది. ఈ అవార్డు ఫంక్షన్‌ను మరపురానిదిగా చేద్దాం” అంటూ తన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు నాగార్జున. ఈ అవార్డు ప్రదానోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరు కానున్నారు. ఇక ఇప్పటివరకూ దేవానంద్, షబానా అజ్మీ, అంజలీ దేవి, వైజయంతీ మాల బాలి, లతా మంగేష్కర్, కె. బాలచందర్, హేమ మాలిని, శ్యామ్ బెనెగల్, అమితాబ్ బచ్చన్, ఎస్.ఎస్. రాజమౌళి, శ్రీదేవి, రేఖ వంటి దిగ్గజాలు ‘ఏఎన్‌ఆర్’ అవార్డును అందుకున్నారు.

## నా ఫార్ములా అదే!

నిత్యామీనన్ ప్రతిభాపాటవాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ ఆరంభం నుంచి అభినయ ప్రధాన పాత్రల్లో మెప్పిస్తున్నది. ‘తిరుచిత్రంబళం’ చిత్రానికిగాను ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ పురస్కారాన్ని అందుకుంది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సినిమాల ఎంపికలో తన ప్రాధాన్యతల గురించి వివరించింది నిత్యామీనన్. ఆమె మాట్లాడుతూ ‘పాత్రల ఎంపికలో నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. ముఖ్యంగా భారీ బడ్జెట్‌తో తీసే కమర్షియల్ సినిమాల్లో నటించడం అస్సలు ఇష్టం ఉండదు. వాటిలో కథానాయిక పాత్రకు అంతగా ఇంపార్టెన్స్ ఇవ్వరు. అలాంటి అవకాశాలు వస్తే సున్నితంగా తిరస్కరిస్తాను. పాత్ర నచ్చితే చిన్న సినిమా అయినా చేస్తాను. కెరీర్ ఆరంభం నుంచి ఇదే ఫార్ములా ఫాలో అవుతున్నా’ అని చెప్పింది. ప్రస్తుతం నిత్యామీనన్ విజయ్ సేతుపతితో కలిసి ఓ తమిళ సినిమా చేస్తున్నది. దీనితో పాటు ధనుష్ ‘ఇడ్లీకడై’ సినిమాలో కథానాయికగా నటిస్తున్నది.





## కటౌట్ చూసి కొన్ని నమ్మేయాలి

ప్రస్తుతం ఉన్న సక్సెస్‌ఫుల్ నటవారసులంతా ‘తండ్రులకి తగ్గ తనయులు’, ‘అన్నలకు తగ్గ తమ్ముళ్లు’, ‘తాతలకు తగ్గ మనవళ్లు’. కానీ ప్రభాస్‌ను మాత్రం వీరితో మినహాయించాలి. ఎందుకంటే.. ప్రభాస్ ‘తండ్రికి తగ్గ తనయుడు’ కాదు. ‘తండ్రిని మించిన తనయుడు’. ఈ మాటను నిర్మొహమాటంగా, నిర్భయంగా ఢంకా బజాయించి మరీ చెప్పేయొచ్చు. స్వతహాగానే ఆయన పెదనాన్న కృష్ణంరాజు ఛాతి కాస్త వెడల్పు. ప్రభాస్ పుణ్యమా అని.. గోరంత గర్వంతో.. కొండంత ఆనందంతో అది ఇంకాస్త వెడల్పయింది. జీవించి ఉన్నంతకాలం పెదనాన్నకు కావల్సినంత పుత్రోత్సాహాన్ని ఇచ్చేసిన తనయుడు ప్రభాస్. 2004 సంక్రాంతి గుర్తుందా? ప్రభాస్ మూడో సినిమా ‘వర్షం’. కాసుల వర్షమే కురిపించేసింది. ‘ఛత్రపతి’లో ‘ఒక్క అడుగు’ అని అడిగినందుకు అభిమానులు అడుగడుగునా గుండెలలో గుడులు కట్టేశారు. ఇక ‘బాహుబలి’ గురించి చెప్పేదేముంది.. ప్రపంచవ్యాప్తంగా పద్దెనిమిది వందల కోట్లు. ‘సలార్’ 600కోట్లు. రీసెంట్ హిట్ ‘కల్కి 2898 ఏడీ’ వెయ్యికోట్లు. ప్రస్తుతం ప్రభాస్ సినిమా హిట్ అయితే వెయ్యికోట్లు. ఫ్లాపైతే 200కోట్లు. అసలు ‘ఈశ్వర్’ టైమ్‌లో ఇంతటి వైభవం ఊహించామా!? పాన్ ఇండియా స్టార్‌డమ్‌ని ప్రపంచానికి పరిచయం చేయడమంటే సామాన్యమైన విషయమా!? .. కటౌట్‌ని చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి.. తప్పదు. నేడు ప్రభాస్ పుట్టినరోజు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమనులకు ఇదే పెద్ద పండగ.

## ‘ఆర్‌ఆర్‌ఆర్’కు మించి.. మహేష్‌తో సినిమాపై రాజమౌళి ఇంట్రెస్టింగ్ కామెంట్స్..

మహేష్‌బాబుతో తెరకెక్కించబోతున్న యాక్షన్ అడ్వెంచరస్ మూవీ గురించి దర్శకుడు రాజమౌళి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఓ అంతర్జాతీయ ఈవెంట్‌కు హాజరైన ఆయన మాట్లాడుతూ..ఈ సినిమాలో ‘ఆర్‌ఆర్‌ఆర్’ కంటే ఎక్కువ జంతువులు ఉంటాయని అన్నారు. ‘నాకు జంతువులంటే ఇష్టం. గతంలో నేను తీసిన చాలా చిత్రాల్లో జంతువులను ఉపయోగించాను. మహేష్‌బాబుతో తీయబోతున్న సినిమాలో మాత్రం ఎక్కువ జంతువులు కనిపిస్తాయి’ అని రాజమౌళి తెలిపారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. జనవరిలో సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం. అమెజాన్ అడవుల నేపథ్యంలో హాలీవుడ్ స్థాయి ప్రమాణాలతో రాజమౌళి ఈ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక విజువల్ ఎఫెక్ట్స్‌పరంగా అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించబోతున్నారు. ఇందుకోసం ప్రముఖ హాలీవుడ్ సంస్థ ‘ఏ స్టూడియో’తో కలిసి పని చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించబోతున్నారని తెలిసింది. కథా విస్తృతి దృష్ట్యా రెండు పార్ట్‌లు అయితేనే సినిమాకు న్యాయం చేయగలమనే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని చెబుతున్నారు. ఈ చిత్రానికి ‘గరుడ’ అనే టైటిల్‌ను పరిశీస్తున్నట్లుగా వార్తలొస్తున్నాయి. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## జాలర్ల జీవన చిత్రం

రమాకాంత్, అవంతిక, భానుశ్రీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘సముద్రుడు’. నగేష్ నారదాసి దర్శకుడు. కీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై బదావత్ కిషన్ నిర్మిస్తున్నారు. ఈ నెల 25న విడుదకానుంది. ఇటీవల నిర్వహించిన ప్రీరిలీజ్ వేడుకకు సీనియర్ నటుడు సుమన్, దర్శకుడు సముద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ ‘మత్స్యకారుల జీవితాలకు దర్పణంగా ఈ సినిమాను తెరకెక్కించాం. జాలర్లు చేపల వేటకు వెళ్లినప్పుడు పడే కష్టాలు, వారు ఎదుర్కొనే సమస్యలను ఈ సినిమాలో చూపించాను. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంటుంది’ అన్నారు. సుమన్, రాజ్‌ప్రేమి, రామరాజు, శ్రవణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సుభాష్ ఆనంద్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: నగేష్ నారదాసి.



## చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్‌ల
## ధూం ధాం ప్రేమకథ..

చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించిన లవ్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటైర్టైనర్ ‘ధూం ధాం’. సాయికిశోర్ మచ్చా దర్శకుడు. ఎం.ఎస్.రామ్‌కుమార్ నిర్మాత. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అగ్ర దర్శకుడు మారుతి మంగళవారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేసి, చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. నాయకానాయికల ప్రేమకథను పరిచయం చేస్తూ టీజర్ మొదలైంది. కథానుగుణంగా ఈ సినిమా తండ్రీకొడుకుల ఎమోషనల్ బాండింగ్‌ని ఆవిష్కరించింది. హీరో చేతన్ కృష్ణ విలేజ్ యాక్షన్ సీన్స్, వెన్నెల కిశోర్ కామెడీ ట్రాక్.. ఇలా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ సాగింది. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే: గోపీమోహన్, మాటలు: ప్రవీణ్‌వర్మ, కెమెరా: సిద్ధార్థ్ రామస్వామి, సంగీతం: గోపీసుందర్.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram